## విలేకరులు కావలెను

ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రల వ్యాప్తంగా సలాం హైదరాబాద్ డిజిటల్ దిన పత్రిక లో పనిచేయుటకు బ్యూరో ఇంచార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గం మరియు మండలాల వారీగా విలేకరులు కావలెను, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును, ఆసక్తి ఉన్న యువతి యువకులు సంప్రదించాల్సిన నెంబర్ 9100961569



SALAM HYDERABADD

VOICE OF TELANGANAA

# సలాం హైదరాబాద్

తెలుగు డిజిటల్ దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 22 గురువారం 04-09-2025 పేజీలు : 8 వెల : 5/-


# చెత్తగాళ్ల వెనుక నేనెందుకు ఉంటా

- బుద్ధి ఉన్నోడెవరైనా వారి వెనకాల ఉంటారా?
- నేను నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల వెంటే ఉంటా
- మీ కుల, కుటుంబాల వివాదంలోకి మమ్మల్ని లాగొద్దు
- వాళ్లకు వాళ్లే కడుపులో కత్తులు పెట్టుకొని కౌగిలించు కుంటున్నారు
- అవినీతి సంపద పంపకంలో వచ్చిన తేడాలతోనే కొట్లాడుకుంటున్నారు



బిఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న రాజకీయ పరిణామా లు, కవిత సస్పెన్స్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటిసారిగా స్పందించారు. చెత్తగాళ్ల వెనుక నే నెందుకుంటానని బిఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, సంతోష్, కవితను ఉద్దేశించి సిఎం ఘాటుగా స్పం దించారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా, ముసాబ్‌పేట మండలం, వేముల గ్రామంలో ఎస్‌జిడి ఫార్మాకోజెంట్ ప్రైవేట్ లిమిటెడ్ రెండవ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. 'బిఆర్ఎస్ నేతలు ఒకప్పుడు ఏ రాజకీయ పార్టీని బతకనీయమన్నా రు. ఆనాడు అక్రమ కేసులు పెట్టి ఎంతోమందిని జైళ్లకు పంపించిన్రు%వాళ్లే ఇవాళ తన్నుకొని ఛస్తున్నారు. కడుపులో కత్తులు పెట్టుకొని కౌగిలించుకుంటున్నారు. ఎవరూ అక్కర లేకుండగానే వాళ్ల కు వాళ్లే పొడుచుకుంటున్నారు' అని ఎద్దేవా చేశా రు. అవినీతి సొమ్ము వచ్చిన తర్వాత ఆ సొమ్ము ల పంపకాల్లో తేడాలొచ్చి వారికి వారే కొట్లాడుకుంటున్నారని, వారికివారే యాసిడ్ దాడులు చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

2



## హరీశ్ రావుపై నిప్పులు చెరిగిన కవిత

- ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ కు కవిత రాజీనామా..
- రేవంత్ కు హరీశ్ లొంగిపోయారన్న కవిత
- నాశనం చేయడమే హరీశ్ పని అని మండిపాటు

బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెన్షన్ కు గురైన కేసీఆర్ తనయ కవిత సంచలన ప్రకటన చేశారు. ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ఆమె ప్రకటించారు. హైదరాబాద్ లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ మేరకు తన నిర్ణయాన్ని వెలువరించారు. తన రాజీనామా లేఖలను మీడియా ముఖంగా చూపించారు.ఇదే సమయంలో మాజీ మంత్రి హరీశ్ రావుపై ఆమె నిప్పులు చెరిగారు. హరీశ్ రావు సీఎం రేవంత్ రెడ్డికి లొంగిపోయారని ఆరోపించారు. రేవంత్, హరీశ్ ఇద్దరూ ఒకే విమానంలో ఢిల్లీకి వెళ్లారని... ఆ ప్రయాణంలో రేవంత్ కాళ్లను హరీశ్ పట్టుకున్నారని చెప్పారు. ఆ ప్రయాణం తర్వాత హరీశ్ పూర్తిగా మారిపోయారని... రేవంత్ కు లొంగిపోయారని, ఆ తర్వాతే కుట్రలకు తెరలేచిందని తెలిపారు. నాశనం చేయడమే హరీశ్ రావు

మిగతా 2లో



## ఎన్నికల ముందు హామీల జాతర..ఎన్నికల తరువాత చెప్పుల జాతర:కెటిఆర్

హైదరాబాద్: ఎన్నికల తరువాత చెప్పుల జాతర అన్నట్లుగా నేటి రాష్ట్ర ప్రభుత్వం తీరు ఉందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా, మర్కుక్ మండలం, ఎర్రవల్లి గ్రామ సమీపంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, సింగరేణి కార్మికులు దాదాపు 300 మంది రేగా కాంతారావు ఆధ్వర్యంలో పార్టీలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. నేడు రాష్ట్రంలో జరుగుతున్న యూరియా, కరెంటు కోతలతో ఆనాటి కాంగ్రెస్ పాలన రోజులు మళ్లీ గుర్తు చేసిందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో డైలాగులు తప్ప ఏమీ జరగడం లేదని ఆరోపించారు. ఎన్నికల ముందు వేలం పాటగా 420 హామీలు ఇచ్చి, ప్రభుత్వాన్ని నడపడం చేతకాక మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను బదనాం చేస్తున్నారని మండిపడ్డారు.దేశ చరిత్రలోనే కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి ఏ రాష్ట్రంలో జరగలేదని, రాష్ట్రం రాక ముందుకు ఉమ్మడి రాష్ట్రంలో గోదావరి,

మిగతా 2లో



## కుండపోత వర్షాలతో ఉత్తరాది అతలాకుతలం...

- పలు రాష్ట్రాలకు రెడ్ అలర్ట్
- ఉత్తరభారతదేశంపై వరుణుడి ప్రతాపం
- వరదల్లో 29 మంది మృతి, యాత్రలు రద్దు

న్యూఢిల్లీ : ఉత్తర భారతదేశం గత కొన్ని రోజులుగా కుండపోత వర్షాలతో అతలాకుతలమవుతోంది. రుతుపవనాల తీవ్రతకు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తోడవడంతో పలు రాష్ట్రాల్లో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. వరదలు, కొండచరియలు విరిగిపడటంతో అనేక నగరాలు, గ్రామాలు నీట మునిగాయి. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హరియాణా, ఒడిశా సహా పలు రాష్ట్రాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మరోవైపు, ఒడిశాలో కురిసిన భారీ వర్షాలకు ఓ ప్రధాన వంతెన కొట్టుకుపోవడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో రోడ్డు మార్గం

మిగతా 2లో

## కెసిఆర్ కుటుంబంలో ఇది కొత్త నాటకం



హైదరాబాద్: బిఆర్ఎస్ పార్టీ నుంచి తనను సస్పెండ్ చేసినందుకు కవిత తన ఎమ్మెల్సీ పదవికీ, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆమె ప్రెస్‌మీట్ పెట్టి పలు కీలక ఆరోపణలు చేశారు. తాజాగా ఈ విషయంపై టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు. కెసిఆర్ కుటుంబసభ్యులు అవినీతి సొమ్మును పంచుకొని ఇప్పుడు గొడవ పడుతున్నారని ఆయన అన్నారు. కవిత చెప్పిన మాటలు అన్ని వాస్తవమే అని.. రాష్ట్రంలో పదేళ్ల పాటు యదేశ్ఛగా దోపిడి జరిగిందని పేర్కొన్నారు."పంపకాల్లో విబేధాలు వచ్చి ఇప్పుడు బయటపడుతున్నారు. వాళ్ల పార్టీని వాళ్లే లేకుండా చేసుకుంటు న్నారు. కవిత కొన్ని

మిగతా 2లో



2

విదేశీ వలసదారులకు భారీ ఊరట

## 9.8 లక్షల టన్నులకు 5.3 లక్షల టన్నులే సరఫరా చేశారు: తుమ్మల



హైదరాబాద్: ప్రతి నెలలో సరఫరా చేయాల్సిన యూరియాలో కేంద్ర ప్రభుత్వం కోతపెట్టిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. సెప్టెంబర్‌లో రావాల్సిన 1.6 లక్షల టన్నుల యూరియా సరఫరా చేయలేదని మండిపడ్డారు. బుధవారం తుమ్మల మీడియాతో మాట్లాడారు. ఇతర దేశాల నుంచి వస్తోన్న యూరియానే సరఫరా చేస్తున్నారని తుమ్మల తెలియజేశారు. దేశంలో యూరియాను సరైన సమయంలో ఉత్పత్తి చేయలేదని, దేశ వ్యాప్తంగా ఉన్న యూరియా కొరత తెలంగాణను కూడా పీడిస్తోందని, తెలంగాణను ఇప్పటివరకు 9.8 లక్షల టన్నుల్లో 5.3 లక్షల టన్నులే సరఫరా చేశారని దుయ్యబట్టారు. ఇతర దేశాల నుంచి యూరియాను

మిగతా 2లో

# చెత్తగాళ్ల వెనుక నేనెందుకు ఉంటా

"గతంలో ఎంతోమందిని రాజకీయంగా అణచివేసి, అక్రమంగా జైళ్లకు పంపినవాళ్లే ఇప్పుడు కడుపులో కత్తులు పెట్టుకుని కొట్టుకుంటున్నారు. వాళ్లు చేసిన పాపం ఊరికే పోదు, కచ్చితంగా అనుభవించి తీరుతారు" అని రేవంత్ రెడ్డి అన్నారు. అవినీతి ద్వారా సంపాదించిన డబ్బును పంచుకోవడంలో తలెత్తిన విభేదాలే వారి మధ్య ఘర్షణలకు కారణమవుతున్నాయని ఆరోపించారు. ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పేదవారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ పథకాన్ని ప్రవేశపెట్టి అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లుగా చెప్పారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మించిన పక్కా గృహాలను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసి గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఉండాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బందీగా ముందుకు పోతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రతి పేద కుటుంబం సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలని సంకల్పంతో విద్య వైద్యం ఉపాధిపై దృష్టి సారించినట్లుగా తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక మందికి వివిధ విభాగాలలో ఉద్యోగాలను ఇచ్చామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేద గృహాలకు ఉచిత కరెంటు ఇచ్చినట్లుగా తెలిపారు. 500కు గ్యాస్ ఇవ్వడంతో పాటు రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతు భరోసా పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తూ రుణమాఫీని సైతం చేయడం జరిగిందని తెలిపారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పించినట్లుగా చెప్పారు. సన్న బియ్యంతో పేద కుటుంబాల్లో సంతోషం అంతా ఇంతా లేదన్నారు. కాంగ్రెస్ అభివృద్ధి పథకాలను ప్రవేశ పెడుతుంటే బీఆర్ఎస్ వారికి మింగుడు పడడం లేదన్నారు. గులాబీ వాళ్లు ఎన్ని ఆరోపణలు చేసిన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని స్పష్టం చేశారు. అనంతరం లబ్ధిదారులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. బీసీలు కూడా అన్ని రంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో వారికి 42 శాతం రిజర్వేషన్ ను అమలుకు శ్రీకారం చుడితే కేంద్ర ప్రభుత్వం అడ్డుపడుతుందన్నారు.

పేద కుటుంబాలకు ఇందిరమ్మ పథకం ఒక వరమని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచారం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పూర్తయిన ఇండ్లను ప్రారంభించేందుకు మారుమూల గిరిజన ప్రాంతమైన బెండలపాడు గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం ఒక చారిత్రక ఘట్టమణి పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గృహనిర్మాణ శాఖను బలోపేతం చేస్తూ పేదవారికి న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. లబ్ధిదారుల ఎంపిక నుండి వారి ఖాతాల్లో నిధుల జమ వరకు మొత్తం ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లుగా పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వానికి ఓటు వేసిన వారికే కాకుండా రాజకీయాలు కులం మతం అనే తేడా లేకుండా ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ పథకం వల్ల జిల్లాలోనే సుమారు 21,500 కుటుంబాల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి పేదవారి కలలను దెబ్బతీసిందన్నారు. కానీ మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహనిర్మాణ శాఖను తిరిగి బలోపేతం చేసి లక్షలాది పేదలకు గృహాల కలను నిజం చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజాసంక్షేమం పరుగులు పెడుతుందన్నారు. అభివృద్ధి భగీరథుడు సీఎం రేవంత్ రెడ్డి అని ఇందిరమ్మ గృహప్రవేశాల కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హాయంలో గిరిజన ప్రాంతాలు అభివృద్ధిలో ముందుకుపోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇతర పథకాలు అమలు చేయడంలో రేవంత్ రెడ్డి పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రానికి సీఎం రేవంత్ రెడ్డి టైగర్ అని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు సైతం అనేక పథకాలను ప్రవేశ పెడుతూ విజయవంతంగా పాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలన భేష్ అని కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు అన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత ప్రజలకు సంబంధించిన అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెడుతూ ప్రజల అభిమానం పొందుతున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సంక్షేమ పథకాలు అందించాలన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ మహత్తర గృహప్రవేశ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి వాకాటి శ్రీహరి, మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లాల శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.విద్య,వైద్య రంగాల తో పాటు సాగు నీటి ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యం నిస్తూ వలసల పాలమూరు జిల్లాను అభివృద్ధి కి కలిసి కట్టుగా కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు,బుధవారం మహబూబ్ నగర్ జిల్లామూసాపేట మండలంవేములగ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ఎస్.జి.డి కార్నింగ్ ఫార్మాస్యూటికల్ గ్లాస్ ట్యూబింగ్ జాయింట్ వెంచర్ ఫర్నేస్ లైటింగ్ ప్రారంభ వేడుకలో రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణా రావు, దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మహబూబ్ నగర్ జిల్లా నూతన పరిశ్రమలకు వేదిక కాబోతోంది అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలకు మహబూబ్ నగర్ జిల్లా వేదిక కాబోతున్నందుకు సంతోషంగా ఉందనీ చెప్పారు. ఒకప్పుడు పాలమూరు జిల్లా వలసలకు మారుపేరనీ, నాటి పాలకులు పేదరికం, వలసలు, సమస్యలను చూపించడానికి ప్రపంచ నాయకులను పాలమూరు జిల్లాను చూపించడానికితీసుకు వచ్చేదన్నారు. భవిష్యత్ లో మన అభివృద్ధిని,పరిశ్రమలను, యూనివర్సిటీలను, సాగునీటి ప్రాజెక్టులను చూపించేందుకు దేశ విదేశాల నుంచి పర్యాటకులు వచ్చేలా జిల్లాను అభివృద్ధి చేసుకోవాలన్నారు,ఈ ప్రాంత ప్రజలకు ఎడ్యుకేషన్, ఇరిగేషన్ అందుబాటులో లేకపోవడం వల్లే ఆ పరిస్థితి ఏర్పడిందనీ గుర్తుచేసారు. ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన పాలమూరు రంగారెడ్డి, జూరాల, నెట్టెంపాడు వంటి ఏ ప్రాజెక్టులు సంపూర్ణంగా పూర్తి కాలేదు. ఆనాడు సోనియాగాంధీ పాలమూరు యూనివర్సిటీని మంజూరు చేసినా.. పేరుకే అది యూనివర్సిటీ.. కానీ అది పీజీ కాలేజీగానే మిగిలిపోయిందన్నారు. ఎడ్యుకేషన్,ఇరిగేషన్, ఎంప్లాయిమెంట్ లో మన జిల్లాను అభివృద్ధి చేసుకోకపోతే శాశ్వతంగా జిల్లాకు తీరని అన్యాయం జరుగుతుంది. అందుకే ఇంజనీరింగ్, లా కాలేజీ, డిగ్రీ కాలేజీలతో పాటు ట్రిపుల్ ఐటీని పాలమూరు జిల్లాకు మంజూరుచేయడంజరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకుఒక్కోనియోజకవర్గానికి రూ. 200 కోట్ల చొప్పున రూ. 2800,కోట్లతోఉమ్మడి,జిల్లాలోని14నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శ్రీకారంచుట్టామన్నారు. అంతేకాకుండా ఉమ్మడిపాలమూరు జిల్లాలో 14 నియోజకవర్గాల లో 14 అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి దేశ విదేశాల్లో ఉద్యోగాలు చేసుకునేవిధంగా నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.విద్య ఒక్కటే మన తలరాతలు మారుస్తుందనీ వలసలు వెళ్లే పాలమూరు బిడ్డలు ఆ వలసల బారి నుంచి బయటపడాలంటే చదువొక్కటే మార్గమన్నారు. పాలమూరు జిల్లా నుంచి ఇంజనీర్లు, డాక్టర్లే కాదు, ఐఏఎస్ లు ఐపీఎస్ లు గా ఎదిగి రాష్ట్రానికే కాదు దేశానికి సేవలందించేలా ఎదగాలనీ తెలిపారు. చదవాలంటే మనకు వసతులు ఉండాలి, ఆ వసతులు అందించే బాధ్యత పాలమూరు బిడ్డగా నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు.

చదువు కోసం ఎక్కడ ఏది కావాలన్నా ఇవ్వడానికినేను సిద్ధంగాఉన్నానన్నారు.పాలమూరు ప్రాజెక్టులకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు అందించి ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. ఉదండాపూర్ ప్రాజెక్టును పూర్తి చేయాలని మేం ప్రయంత్నిస్తుంటే%"% ప్రతిపక్షాలు గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారనీ దుయ్యబట్టారు.ఏ ప్రాజెక్టులు కట్టాలన్నా,పరిశ్రమలు నెలకొల్పాలన్నా భూమి అవసరమని తెలిపారు. రైతులకు ఎప్పటికీ అన్యాయం చేయమనీ, భూసేకరణ విషయంలో రైతులతో మాట్లాడి ఒప్పించి మంచి పరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ లు, అధికారులకు సూచిస్తున్నట్లు తెలిపారు. గతంలో నాయకత్వ నిర్లక్ష్యం వల్లే ఇప్పటికీ ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజక్టులు పూర్తి కాలేదనీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు.అన్ని అడ్డంకులను అధిగమించి అసంపూర్తిగా ఉన్న పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేసుకుందామనీ చెప్పారు.ఎడ్యుకేషన్, ఇరిగేషన్ ఈ రెండేపాలమూరు,జిల్లా"రూపురేఖలు,మారుస్తాయనీపునరుద్ఘాటించారు. ఇది నా బాధ్యత, నైతిక ధర్మం అన్నారు. రాజకీయ కారణాలతో అభివృద్ధిని అడ్డుకుం టే మనకు మనమే మరణ శాసనం రాసుకున్నవాళ్లం అవుతా మన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర,శాసనసభ్యులుజి. ధుసూదన్,రెడ్డి,మాట్లాడుతూపాలమూరు బిడ్డ అయిన ఎ. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నందుకు ఉమ్మడి పాలమూరు జిల్లాకు సంవత్సరానికి 20 వేల కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చి నెరవేరుస్తున్నారని చెప్పారు. దేవరకద్ర నియోజకవర్గంలో ఇప్పటికే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో పాటు డిగ్రీ కళాశాల, వైద్య శాలలు మంజూరు చేయడం జరిగిందన్నారు.కురుమూర్తి దేవస్థానానికి ఘాటు రోడ్డు నిర్మాణానికి 110 కోట్లు మంజూరు చేయగా పనులు నడుస్తున్నాయన్నారు. దేవరకద్రకు నూతనంగా కోర్టు మంజూరు అయిందన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు నియోజకవర్గం పొడవున జాతీయ రహదారి ప్రాంతాల్లో పరిశ్రమల కారిడార్ ఏర్పాటు చేయాలని కోరారు. దేవరకద్ర నియోజకవర్గంలో బ్రహ్మోస్ మిస్సైల్ తయారీకి కంపెనీ వ్యవస్థాపకులతో మాట్లాడి బ్రహ్మోస్ పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ఏర్పడిన దేవరకద్ర మున్సిపాలిటీకి 30 కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ,ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నా రెడ్డి, సభ్యులు అనిరుధ్ రెడ్డి, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దీపక్ సర్జిత్, సుధీర్, పాల్గొన్నారు .

# కుండపోత వర్షాలతో ఉత్తరాది అతలాకుతలం...

జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్)లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఢిల్లీలో యమునా నది ఉగ్రరూపం దాల్చింది. మంగళవారం సాయంత్రానికే నది నీటిమట్టం 206.03 మీటర్లకు చేరడంతో ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తోంది. దీంతో అధికారులు చారిత్రాత్మక పాత రైల్వే వంతెనను (లోహా పుల్) మూసివేసి, నదీ తీర ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మరోవైపు, గురుగ్రామ్‌లో అనేక అండర్‌పాస్‌లు, రోడ్లు నీట మునగడంతో ట్రాఫిక్ గంటల తరబడి నిలిచిపోయింది. సెక్టర్ 63ఏ వద్ద కదర్‌పూర్ డ్యామ్ దెబ్బతినడంతో సమీప గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.పంజాబ్‌లో పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. 1988 తర్వాత రాష్ట్రంలో ఇంతటి భయంకరమైన వరదలు చూడలేదని అధికారులు చెబుతున్నారు. సట్లెజ్, బియాస్, రవి నదులు ఉప్పొంగడంతో 12 జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఈ వరదల కారణంగా ఇప్పటివరకు 29 మంది ప్రాణాలు కోల్పోగా, సుమారు 2.56 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ సెప్టెంబర్ 7 వరకు రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. హరియాణాలోని యమునా నగర్, అంబాలా, కురుక్షేత్ర జిల్లాల్లోనూ రెడ్ అలర్ట్ కొనసాగుతోంది. ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ, బీఎస్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటూ ఇప్పటివరకు 16,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి.పర్యాటక రాష్ట్రం హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలు రికార్డులు సృష్టిస్తున్నాయి. 1949 తర్వాత ఆగస్టు నెలలో 431.3 మి.మీ.ల అత్యధిక వర్షపాతం ఇక్కడే నమోదైంది. ఈ భారీ వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడి అనేక రోడ్లు, యాత్రా మార్గాలు ధ్వంసమయ్యాయి. దీంతో అధికారులు ముందుజాగ్రత్త చర్యగా జమ్మూ కాశ్మీర్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మాతా వైష్ణోదేవి యాత్రను సెప్టెంబర్ 3 వరకు తాత్కాలికంగా నిలిపివేశారు.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఒడిశాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. భువనేశ్వర్, కటక్ వంటి నగరాలు నీటిలో తేలియాడుతున్నాయి. మల్కంగిరి జిల్లాలోని మోటు వద్ద కంగుర్‌కొండ వంతెన వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. ఈ వంతెన కూలిపోవడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో రోడ్డు మార్గం పూర్తిగా తెగిపోయింది. దీంతో ఇరు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మత్స్యకారులు సెప్టెంబర్ 3 వరకు సముద్రంలోకి వెళ్లవద్దని ఐఎండీ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. అరుణాచల్ ప్రదేశ్‌లోనూ రాబోయే ఐదు రోజులు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# కాళేశ్వరం నివేదికపై స్టేకు హైకోర్టు నో

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికపై స్టే ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. ఈ నివేదికను నిలిపివేయాలని కోరుతూ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషి దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా నివేదికపై తక్షణమే స్టే ఇవ్వలేమని స్పష్టం చేసింది.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నీటిపారుదల శాఖలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన ఎస్కే జోషి, ఘోష్ కమిషన్ నివేదిక తన హక్కులకు భంగం కలిగించేలా ఉందని ఆరోపిస్తూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ జరపాలని ఆయన కోరగా, ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా "అసలు కమిషన్ నివేదిక మీకు ఎలా చేరింది?" అని న్యాయస్థానం పిటిషనర్‌ను ప్రశ్నించింది.వాదనలు విన్న అనంతరం, నివేదికపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిన ధర్మాసనం, ఈ వ్యవహారంలో పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని ఎస్కే జోషిని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే బుధవారానికి వాయిదా వేసింది.విచారణ కమిషన్ తనను కేవలం సాక్షిగా మాత్రమే విచారణకు పిలిచిందని, కానీ తుది నివేదికలో తనపై ఆరోపణలు చేసిందని ఎస్కే జోషి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆరోపణలు చేసే ముందు తనకు ఎలాంటి నోటీసు ఇవ్వలేదని, క్రాస్ ఎగ్జామిన్ చేసే అవకాశం కూడా కల్పించకుండా నివేదిక రూపొందించడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఈ నివేదిక ఆధారంగా తనపై తదుపరి చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. జులై 31న కమిషన్ ఇచ్చిన నివేదికలోని అంశాలను ప్రభుత్వం మీడియా సమావేశంలో వెల్లడించిందని, ఇది తన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# గుడ్ న్యూస్.. జీఎస్టీపై కేంద్రం సంచలన నిర్ణయం..

### ఆ రెండు శ్లాబ్‌లు తొలగింపు..

### తగ్గనున్న వాటి ధరలు..

జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రస్తుతం నాలుగు శ్లాబ్‌లు ఉండగా..ఇకపై రెండు శ్లాబ్‌లు మాత్రమే ఉండనున్నాయి. 12శాతం, 28శాతం శ్లాబ్‌లు తొలగింపుకు జీఎస్టీ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఇకపై కేవలం 5, 18శాతం శ్లాబ్‌లు మాత్రమే ఉండనున్నాయి.%ఢిల్లీలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశం దేశ ఆర్థిక చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోయింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశం రాత్రి 9 గంటల వరకు అంటే ఏకంగా 10 గంటల పాటు కొనసాగింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సుదీర్ఘ చర్చల అనంతరం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 12, 28శాతం రెండు శ్లాబ్‌లను తొలగింపుకు జీఎస్టీ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేశారు. అదేవిధంగా లగ్జరీ వస్తువులపై 40 శాతం పన్ను విధించేందుకు జీఎస్టీ కౌన్సిల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.సామాన్యులకు ఆర్థిక భారం పడకుండా సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. పేద ప్రజలు వాడే వస్తువులపై జీఎస్టీ బాగా తగ్గించామన్నారు. వ్యవసాయ, వైద్య రంగాలకు ఊరట కలిగించే నిర్ణయాలను ఆమోదం తెలిపినట్లు చెప్పారు. నెక్ట్స్ జనరేషన్ సంస్కరణలకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారని వ్యాఖ్యానించారు. ఈ నెల 22 నుంచి కొత్త జీఎస్టీ విధానం అమల్లోకి రానుంది. ఈ సమావేశంలో 5శాతం, 18శాతం అనే రెండు ప్రధాన జీఎస్టీ శ్లాబ్‌లను ఆమోదించారు. దీంతో పాటు ప్రస్తుతం ఉన్న 12శాతం, 28శాతం శ్లాబ్‌లను పూర్తిగా తొలగించారు. ఈ మార్పుల ద్వారా పన్ను వ్యవస్థను మరింత సరళీకృతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 12 శ్లాబ్‌లో ఉన్న దాదాపు 99శాతం వస్తువులను 5శాతం శ్లాబ్‌కు మార్చారు. 28శాతం శ్లాబ్‌లో ఉన్న చాలా వస్తువులను 18శాతం స్లాబ్‌కు మార్చారు. అంతేకాకుండా కొత్తగా 40శాతం స్లాబ్ తీసుకొచ్చారు. పాన్ మసాలా, పొగాకు వంటి హానికర వస్తువులు, లగ్జరీ కార్ల వంటి వాటిపై 40శాతం పన్ను అమలు చేయనున్నారు.ఎగుమతిదారుల కోసం ఆటోమేటిక్ జీఎస్టీ వాపసు ప్రక్రియకు ఆమోదం తెలిపారు. ఎగుమతిదారుల రిజిస్ట్రేషన్ సమయాన్ని 1 నెల నుండి కేవలం 3 రోజులకు తగ్గించారు. రూ.2,500 వరకు విలువైన వస్త్రాలు, పాదరక్షలపై జీఎస్టీని 5శాతానికి తగ్గించారు. గతంలో వెయ్యి కంటే ఎక్కువ విలువ ఉన్న వస్తువులపై 12శాతం పన్ను ఉండేది. పనీర్, ఖాఖ్రా, చపాతీ, సబ్బు, టూత్‌పేస్ట్, షాంపూ వంటి రోజువారీ వస్తువులపై పన్నును 18శాతం నుండి 5శాతం లేదా 0శాతానికి తగ్గించడంపై చర్చ జరిగింది. సమావేశంలో ప్రతిపక్ష రాష్ట్రాల ఆర్థిక మంత్రులు పరిహారం అంశాన్ని లేవనెత్తారు. జీఎస్టీ అమలు వల్ల రాష్ట్రాలకు జరిగే ఆర్థిక నష్టాన్ని భర్తీ చేయకపోతే పన్ను రేట్లలో మార్పులకు సమ్మతి ఇవ్వబోమని అన్నారు.

## హరీశ్ రావుపై నిప్పులు చెరిగిన కవిత

పని అని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ లను దెబ్బతీసి పార్టీని చేజిక్కించుకునే కుట్రలు జరుగుతున్నాయని చెప్పారు. సంతోష్ రావు చేసిన పనుల వల్ల బీఆర్ఎస్ కు చెడ్డ పేరు వచ్చిందని కవిత అన్నారు. కూరలో ఉప్పు, చెప్పులో రాయి వంటి వాడు సంతోష్ అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ట్రబుల్ షూటర్ కాదని... బబుల్ షూటర్ అని విమర్శించారు. ఆయనే సమస్యను సృష్టించి, ఆ సమస్యను ఆయనే పరిష్కరించినట్టు బిల్డప్ ఇస్తారని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి కూడా ఎప్పుడూ కేసీఆర్, కేటీఆర్ లనే టార్గెట్ చేస్తారని... హరీశ్ రావును ఒక్క మాట కూడా అనరని అన్నారు.బీఆర్ఎస్ లో తనపై కుట్రలు జరిగాయని... రాబోయే రోజుల్లో కేసీఆర్, కేటీఆర్ లపై కూడా కుట్రలు జరుగుతాయని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. జాగృతి కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ హరీశ్ రావు, సంతోష్ రావులపై తీవ్ర ఆరోపణలు చేశారు. వీరిద్దరూ బీఆర్ఎస్ పార్టీని జలగల్లా పట్టిపీడిస్తున్నారని మండిపడ్డారు. సిరిసిల్లలో కేటీఆర్ ను ఓడించేందుకు ప్రత్యర్థులకు హరీశ్ కు రూ. 60 లక్షలు పంపించారని ఆరోపించారు. ఈ విషయం తనకు తెలుసని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలతో హరీశ్, సంతోష్ అంటకాగుతున్నారని దుయ్యబట్టారు. సంతోష్ రావు బాధితులు చాలామంది తనకు ఫోన్లు చేస్తూ వారి బాధలను చెప్పుకుంటున్నారని తెలిపారు.బీఆర్ఎస్ ఉంటే ఎంత... లేకపోతే ఎంత అని తాను ఎప్పుడూ అనలేదని కవిత చెప్పారు. కేసీఆర్ లేని బీఆర్ఎస్ ఉంటే ఎంత... లేకపోతే ఎంత అని మాత్రమే తాను అన్నానని తెలిపారు. కేసీఆర్ కూతురుగా పుట్టిన తాను... ఆయనను, పార్టీని ఎందుకు ఇబ్బంది పెట్టాలనుకుంటానని ప్రశ్నించారు. ప్రాణం పోయినా కేసీఆర్ కు అన్యాయం జరగనివ్వనని చెప్పారు. తనకు అధికారం, పదవులు ముఖ్యం కాదని... అధికారంలో ఉన్నా, లేకపోయినా ఒకే మాదిరి ఉంటానని వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నప్పుడు కూడా తనను ప్రతిపక్ష ఎంపీగానే చూశారని తెలిపారు. ఆరడుగుల బుల్లెట్టే (హరీశ్ రావు) తనను గాయపరిచిందని కవిత మండిపడ్డారు. వీళ్లు ఇతర రాష్ట్రాలకు వెళ్లి... అక్కడి నుంచి కూడా కుట్రలు చేస్తారని అన్నారు. వీరి వల్లే విజయశాంతి, మైనంపల్లి, ఈటల వంటి నేతలు పార్టీ నుంచి వెళ్లిపోయారని చెప్పారు. ఉపఎన్నికలో ఈటలను హరీశ్ దగ్గరుండి గెలిపించారని అన్నారు. ఈ విషయాలన్నింటినీ ఇప్పటికైనా కేటీఆర్ గమనించాలని సూచించారు. "పార్టీలో ఏం జరుగుతోందో చూడండి నాన్న... బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునే కుట్రలు జరుగుతున్నాయి" అని తన తండ్రి కేసీఆర్ ను ఉద్దేశించి అన్నారు.బీఆర్ఎస్ పార్టీలో హరీశ్ రావు, సంతోష్ రావు మేకవన్నె పులులు అని చెప్పినా కేసీఆర్ వినిపించుకోవడం లేదని కవిత అన్నారు. కేసీఆర్ పక్కన కట్టప్పలాంటి వాడు హరీశ్ రావు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తమ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేయాలనుకుంటున్నారని... అందుకే తనను పార్టీ నుంచి బయటపడేశారని మండిపడ్డారు. రేపు కేసీఆర్ కు, కేటీఆర్ కు కూడా ఇదే జరుగుతుందని హెచ్చరించారు. హైదరాబాద్ లోని జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ పదవికి, బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. హరీశ్ రావు ఒకానొక దశలో తన పక్కన ఎమ్మెల్యేలను పెట్టుకోవాలని చూశాడని ఆరోపించారు. 2018 ఎన్నికల్లో 25 మంది ఎమ్మెల్యేలకు అడిషనల్ ఫండింగ్ ఇచ్చారని తెలిపారు. ఈ ఫండింగ్ వ్యవహారం అంతా తనకు స్పష్టంగా తెలుసని చెప్పారు. తెలంగాణ సమాజం అత్యున్నతంగా ఉండాలని 'బంగారు తెలంగాణ' నినాదాన్ని కేసీఆర్ తెచ్చారని... హరీశ్, సంతోష్ రావు ఇంట్లో బంగారం ఉంటే అది బంగారు తెలంగాణ కాదని అన్నారు. టీడీపీ నుంచి బయటకు వస్తుంటే కేసీఆర్ ను హరీశ్ ఆపే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఆనాడు ఎమ్మెల్యే పదవికి, డిప్యూటీ స్పీకర్ పదవికి కేసీఆర్ రాజీనామా చేస్తుంటే హరీశ్ వద్దన్నారని తెలిపారు.

## ఎన్నికల ముందు హామీల జాతర..ఎన్నికల తరువాత చెప్పుల జాతర:కెటిఆర్

కృష్ణా నదుల నీటి కోసం ఎన్ని గొడవలు జరిగాయో మరో మారు రాష్ట్ర ప్రజలు గుర్తు చేసుకోవాలని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ మన తెలంగాణలో ఉందని మేధావులు మాట్లాడుతుంటే నేటి రాష్ట్ర ప్రభుత్వానికి ఆ ప్రాజెక్టును ఎలా వాడుకోవాలో కూడా చేతకావడం లేదంటూ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో 80 మీటర్లలో ఉన్న నీటిని 618 మీటర్ల ఎత్తుకు ఉన్న కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్‌కు తీసుకువచ్చి హైదరాబాద్ మహానగరానికి తాగునీటి సదుపాయం కల్పించిన ఘనత కెసిఆర్‌ది అని అన్నారు. నాడు తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ సాగులో 14వ స్థానంలో ఉంటే 2022 వ సంవత్సరం నాటికి దేశంలోనే వ్యవసాయ సాగులో రాష్ట్రాన్ని మొదటి స్థానానికి తీసుకువచ్చిన ఘనత కెసిఆర్ అని అన్నారు.

ఇన్ని అభివృద్ధి పనులు చేసిన కెసిఆర్‌పై సిబిఐ ఎంక్వైరీ పేరుతో ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సిబిఐ మోడీ జేబు సంస్థ అని కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ అంటే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం సిబిఐ మంచి సంస్థ అని అనడం పట్ల అర్థమేంటో చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ జగదీశ్వర్ రెడ్డి, రేగా కాంతారావు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9.8 లక్షల టన్నులకు 5.3 లక్షల టన్నులే సరఫరా చేశారు: తుమ్మల

ఎందుకు దిగుమతి చేసుకోవడంలేదని తుమ్మల ప్రశ్నించారు.%రూశ్రీంశీ =ఘుం%: వినాశకాలే ట్రంప్ విపరీత బుద్ధి!అన్ని పంటలకు సెప్టెంబర్ చివరి కోటా యూరియా వేయాలన్నారు. ఇటీవల భారీ వర్షాలతో ఆరేడు జిల్లాల్లో అన్ని శాఖల్లో తీవ్ర నష్టం జరిగిందని, తెలంగాణలో పంటలు, రోడ్లు, మౌలిక సౌకర్యాలు దెబ్బతిన్నాయని, చేనేత రంగంపై పన్నులు ఉండకూడదని కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తున్నామని, వ్యవసాయ పనిముట్లపై జిఎస్‌టి రద్దు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నామని డిమాండ్ చేశారు. ఆయిల్‌పామ్ దిగుమతులపై సుంకాలు 40 శాతానికి పెంచాలని, బిఆర్‌ఎస్ నుంచి కవిత సస్పెన్షన్ వ్యవహారం తమకు సంబంధం లేదన్నారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఇచ్చామని, ఏది ఉన్నా వాళ్లే చూసుకుంటారని వివరించారు.

## విదేశీ వలసదారులకు భారీ ఊరట

మతపరమైన హింస నుంచి తప్పించుకోడానికి భారతదేశానికి వచ్చిన వలసదారులకు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం గొప్పఊరట కల్పించింది.. 2024 డిసెంబర్ 31 కి ముందు ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ నుంచి వచ్చిన మైనారిటీలైన హిందువులు, క్రిస్టియన్లు , సిక్కులు, బౌద్ధులు,జైనులు, పార్సీలకు ప్రాసిక్యూషన్ బెడద తప్పినట్లే. వారు పాస్ పోర్ట్ లేదా, ఎలాంటి ప్రయాణ పత్రాలు లేకున్నా దేశంలో ఉండేందుకు అనుమతిస్తారు. కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఈ విషయాన్ని ప్రకటించింది.గత సంవత్సరం నుంచి అమలులోకి వచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సిఏఏ) ప్రకారం 2014 డిసెంబర్ 14 లేదా అంతకు ముందు మతపరమైన హింస కారణంగా భారతదేశానికి వచ్చిన మైనారిటీ సభ్యులకు భారత పౌరసత్వం లభిస్తుంది.ఈ మధ్య అమలు లోకి వచ్చిన ఇమిగ్రేషన్, విదేశీయుల చట్టం 2025 కింద కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ముఖ్యమైన ఉత్తర్వు ఇది.2014 తర్వాత భారతదేశంలోకి వలసవచ్చిన వారు తమ భవిష్యత్ గురించి ఆందోళన చెందుతున్నారు. వారికి ముఖ్యంగాపాకిస్తాన్ నుంచి వలసవచ్చిన హిందువులకు ఉపసమనం కలిగిస్తుంది.కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వు ప్రకారం %"% ఆఫ్ఘనిస్తాన్,బంగ్లాదేశ్, పాకిస్తాన్ లలో మైనారిటీ కమ్యునిటీకి చెందిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు , క్రిస్టియన్లు %-% వారు మతపరమైన హింసకు భయపడి భారత దేశం లో ఆశ్రయానికి వచ్చి,2034 డిసెంబర్ 31 లేదా అంతకు ముందు పాస్ పోర్ట్ లేదా ఇతర ప్రయాణ పత్రాలు లేకున్నా, చెల్లుబాటు తేదీ దాటిపోయినా, వారందరికీ పాస్ పోర్ట్ లేదా వీసా కలిగి ఉండాలన్న నియమం నుంచి మినహాయింపు లభిస్తుంది. ఈ విషయాన్ని ఉత్తర్వులో స్పష్టంగా పేర్కొన్నారు.

## కెసిఆర్ కుటుంబంలో ఇది కొత్త నాటకం : మహేశ్‌కుమార్ గౌడ్

రోజులు తన బాణాన్ని కెటిఆర్‌పై ఎక్కుపెట్టారు.. ఇప్పుడు బాణాన్ని హరీశ్‌రావుపై ఎక్కుపెడుతున్నారు. అమెరికా వెళ్లి వచ్చిన తర్వాత కవిత ప్రవర్తనలో మార్పు వచ్చింది. కవిత.. కెసిఆర్ వదిలిన బాణమే అని నా సందేహం. కెసిఆర్ కుటుంబంలో ఇది కొత్త నాటకం" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.అమెరికా పర్యటన అనంతరం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితలో మార్పు స్పష్టంగా కనిపిస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కవిత ఇంతకాలం కేటీఆర్ మీద గురి పెట్టిన తన బాణాన్ని ఇప్పుడు హఠాత్తుగా హరీశ్ రావు వైపు మళ్లించారని ఆయన వ్యాఖ్యానించారు.కవితను కేసీఆర్ వదిలిన బాణంగా తాను భావిస్తున్నానని, ఇది కేసీఆర్ కుటుంబంలో జరుగుతున్న కొత్త నాటకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, కవిత చెబుతున్న విషయాలన్నీ వాస్తవమేనని, బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో పదేళ్లపాటు యథేచ్ఛగా దోపిడీ జరిగిందని అన్నారు.ఆస్తుల పంపకాల్లో విభేదాలు రావడంతోనే వారు ఇప్పుడు బయటపడుతున్నారని కేసీఆర్ కుటుంబాన్ని ఉద్దేశించి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అనేది లేకుండా చేయాలని ఎవరూ ప్రయత్నించడం లేదని, వారికి వారే చేసుకుంటున్నారని అన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు అవినీతి సొమ్మును పంచుకుని ఇప్పుడు ఒకరినొకరు నిందించుకుంటున్నారని ఆయన అన్నారు.

## మనోమే బృందం గణేశునికి 108 రకాల నైవేద్యం.





గణేష్ ఉత్సవాల సందర్భంగా మనోమే బృందం ఆధ్వర్యంలో చిప్పల్ తుర్తి కుటుంబం ఆధ్వర్యంలో గణేశునికి 108 ని సంస్కృతంలో మనోమే అని అర్థం కాబట్టి 108 రకాల నైవేద్యాలుగా సమర్పించామని నిర్వాహకులు తెలిపారు. మరియు హోమ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు నర్సింగ్ రావు ఆధ్వర్యంలో శ్రీనివాస్ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, నర్సింగ్ రావు, సాయి వెంకట్, శివ, భాను ప్రకాష్ పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడం జరిగింది.

## రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి : ఎమ్మెల్యే చింతా ప్రభాకర్




రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. బుధవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సదాశివపేట %ూూ% రమేష్ తో ఫోన్ లో మాట్లాడి యూరియా కొరత పై ఆరా తీశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేయాలని సూచించారు. యూరియా స్టాక్ అందుబాటులో ఉంచాలని ... రైతులను యూరియా కోసం ఇబ్బంది పెట్టకూడదని పేర్కొన్నారు. స్టాక్ ఎంత ఉంది అని అడిగి తెలుసుకున్నారు... యూరియా కోసం రైతులను క్యూ లైన్ లో , చెప్పులు ఉంచకుండా యూరియా సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో %ూూజూ% చైర్మన్ రత్నాకర్ రెడ్డి ఉన్నారు.



ఇస్నాపూర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న ఇస్నాపూర్ మాజీ సర్పంచ్ బూరి విజయలక్ష్మి వెంకట్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## దైవ కార్యక్రమాలలో పాల్గొన్న సురేందర్ గౌడ్





పటాన్చెరు నియోజకవర్గం గడ్డ పోతారం మున్సిపల్ పరిధి లోని పలు గణేశుని మండపాలను మరియు అన్నదానం కార్యక్రమం లో పాల్గొన్న మాదారం మాజీ సర్పంచ్ సర్పంచ్ సురేందర్ గౌడ్ మరియు %దీ=ూ% నాయకులు.
ఈ కార్యక్రమం లో తను మాట్లాడుతూ ఇలాంటి దైవ కార్యక్రమాలలో పాల్గొనడం సంతోషం అని మరియు ప్రజలు అందరు సుఖ సంతోషాల తో మరియు భక్తి శ్రద్దలతో ఈ కార్యక్రమాలను జరుపుకొని తను కోరారు

# సకల సౌకర్యాలతో మేడారం జాతర - మంత్రి సీతక్క

**జాతర సమయానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం**

**మేడారం మాస్టర్ ప్లాన్ అమలు భక్తుల సౌలభ్యం ప్రధాన లక్ష్యం**

**సమ్మక్క సారలమ్మల త్యాగ ఔన్నత్యానికి తగిన వేడుకగా మహా జాతర**

**మేడారం మహా జాతర ఏర్పాట్లు, మాస్టర్ ప్లాన్ సమీక్షలో మంత్రి సీతక్క**



సచివాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో మేడారం మహా జాతర నిర్వహణ, ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ పై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యార్, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, ఇతర ఉన్నతాధికారులు, పలు విభాగాల ఇంజనీర్లు హాజరయ్యారు.
సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం దేవాలయ ప్రాంగణం నూతన డిజైన్‌ను మంత్రులు పరిశీలించారు. డిజైన్‌లో అవసరమైన మార్పులపై చర్చించి, తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేయాలని, మహా జాతర ప్రారంభానికి ముందుగానే అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పూజారుల అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టాలని సూచించిన ఆమె, భక్తుల దర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలను ఒకే వరుసలో అమర్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. భక్తులు సౌకర్యంగా దర్శించుకునేలా గద్దెల ఎత్తును పెంచాలన్న పూజారుల అభ్యర్థనను కూడా పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.
గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాలని సూచించిన మంత్రి సీతక్క, జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించనున్నట్లు ప్రకటించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా మేడారం పరిసరాలను తీర్చిదిద్దుతున్నామని, మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా జాతరకు 150 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో అదనపు నిధులు కూడా కేటాయిస్తామని తెలిపారు. జాతర నిర్వహణ ఏర్పాట్లు, మాస్టర్ ప్లాన్ రూపకల్పనను ముఖ్యమంత్రికి నివేదించి, వారి ఆమోదం తర్వాత పనులు వేగవంతం చేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ముందుకు వెళ్తామని, మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారులను భాగస్వామ్యం చేస్తామని స్పష్టం చేశారు. సమ్మక్క సారలమ్మల త్యాగం, ఔన్నత్యం మరింత చాటి చెప్పేలా ఆలయ ప్రాంగణం రూపకల్పన జరుగుతోందని తెలిపారు. మేడారం ఆలయం తో పాటు, ఆ పరిసర ప్రాంతాల్లోని అన్ని దేవాలయాలను అలంకరించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశం ద్వారా భక్తులందరికీ సౌకర్యవంతమైన వాతావరణంలో మహా మేడారం జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు మంత్రులు స్పష్టం చేశారు.

# ఆరోగ్యంగా జీవించాలంటే వ్యాయామం, క్రీడలు ఎంతో అవసరం -మంత్రి దామోదర్ రాజనర్సింహా






రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా బుధవారం హైదరాబాద్ లోని ఉప్పల్ - కాప్రా లో బ్యాడ్మింటన్ అకాడమి లో ఫైర్ ర్యాలీ ని ప్రారంభించారు.నేటి యువత క్రీడల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు . శారీరకంగా,మానసికంగా దృడంగా ఉంటే వ్యాధులు దరిచేరవన్నారు . ఆరోగ్యంగా జీవించాలంటే వ్యాయామం, క్రీడలు ఎంతోఅవసరమన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహా. ఈ సందర్భంగా క్రీడాకారులతో మంత్రి బ్యాడ్మింటన్ ఆడారు.

# గణనాధుల నిమజ్జనం రోజున నిబంధనలు అతిక్రమించరాదు

**నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం**

**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ఐపీ ఎస్**





:మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 5వ తేదీన నిర్వహించనున్న నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా, ప్రశాంతంగా భక్తిపూర్వక వాతావరణంలో నిర్వహించుకుందామని, గణపయ్యకు ఘనమైన వీడ్కోలు పలుకుదామని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ జిల్లా ప్రజలకు, వినాయక మండప నిర్వాహకులకు పిలుపు నిచ్చారు. అనంతరం వినాయక నిమజ్జనోత్సవం జరిగే నిజాం చెరువును జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపిఎస్ సందర్శించారు. అక్కడ పరిస్థితులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై పలుసూచనలు చేసారు. అనంతరం నర్సంపేట బైపాస్ సెంటర్లో ఉన్న గణేష్ మండపాన్ని సందర్శించి మండపంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు, పాయింట్ బుక్ భద్రత చర్యలను ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ పరిశీలించారు. అనంతరం మండప నిర్వాహకులు ఎస్పి ని శాలువాతో సన్మానించారు.
మహబూబాబాద్ జిల్లాలో ఈనెల 5 వ తేదీన శుక్రవారం వినాయక నిమజ్జన కార్యక్రమం జరుగుతుందని, ఇందుకు గాను పోలీసు యంత్రాంగం పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. చవితి ఉత్సవాలను ఎంత భక్తి శ్రద్దలతో నిర్వహించుకున్నారో, మండప నిర్వాహకులు నిమజ్జనం కూడా అంతే ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. నిమజ్జనోత్సవ శోభాయాత్ర ల పైన నిరంతర పోలీస్ నిఘా ఉంటుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలు అతిక్రమించరాదని ఎస్పీ జిల్లా ప్రజలకు తెలియపరచారు. అనంతరం నిమజ్జనం జరిగే ప్రాంతానికి పోలీస్ లు సూచించిన మార్గంలో క్రమ పద్ధతిలో వినాయక స్వాములను తీసుకు రావాలని, నిమజ్జనం చూసేందుకు వచ్చే భక్తులకు కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా లైటింగ్, భారీ కేడింగ్, తాగునీరు తదితర ఏర్పాట్ల చేయాలని సంబంధిత అధికారులకు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలు జారీ చేస్తూ, నిమజ్జన ప్రాంతాలలో అవసరానికి తగినట్లుగా క్రైన్ లు, గజ ఈత గాళ్ళు, సిసిటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నందున వాటిని పర్యవేక్షిస్తూ, నిమజ్జన ప్రాంతాలలో ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచిస్తూ, అన్ని శాఖల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నమని తెలుపుతూ, ప్రజలు మండపాల నిర్వాహకులు కూడా సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరుతున్నానని తెలుపుతూ, అందరం కలిసి ఆనందోత్సాహాలతో గంగమ్మ ఒడికి గణపయ్యను పంపించే వేడుకను ఘనంగా నిర్వహిద్దామని, మహబూబాబాద్ జిల్లా ప్రజలందరినీ చల్లంగా చూడమని నిండుమనసుతో ప్రార్ధించి ప్రశాంతంగా, ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా నిమజ్జనోత్సవాలను నిర్వహించుకుందామని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ఐపీఎస్ అన్నారు. ఎస్పీ వెంట మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు, టౌన్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, ఎస్ఐ ప్రశాంత్ మరియు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గణనాధుని శోభాయాత్రకు సర్వం సిద్ధం..

**పెద్ద శబ్దాలతో కూడిన డి.జె సౌండ్స్ వినియోగించరాదు..**

**నిమర్జన సమయంలో సమయమనం పాటించాలి..**

**శోభాయాత్ర, నిమర్జన సమయంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సుమారు 800 మంది పోలీసులతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు.. జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**




గురువారం, మరియు శనివారం (తేది:04/06-09-2025) జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో వినాయకుల నిమర్జనాలు జరగనున్న నేపధ్యలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సుమారు 800 మంది పోలీసులతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు. గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గంలో కరెంట్ వైర్ లేకుండా సంభందిత శాఖలకు అధికారులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా కూడళ్లలో, మజీద్లు, దర్గాలలు, చర్చీల పై రంగులు (గులాల్) పడకుండా ఎత్తైన బారికెట్స్ తో పాలితిన్ కవర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శోభాయాత్రను వీక్షించడానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రధాన కూడళ్లలో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిమర్జనం జరిగే చెరువులు, కుంటల వద్ద నీళ్ళలోనికి దిగకుండా బారికెట్స్ ఏర్పాటు చేయించడం జరిగిందని, విగ్రహాలను నిమర్జనం చేయడానికి క్రేన్ లను అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రమాదవశాత్తు అనుకోని ప్రమాదం జరిగిన తక్షణం స్పందించడానికి గజ-ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. సబ్-డివిజన్ల వారీగా డియస్పి లచే బందోబస్తు ఏర్పాటను పర్యవేక్షించడం జరుగుతుందని, అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు తక్షణం స్పందించి, గుంపును చెదరకొట్టడానికి స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్విక్ రియాక్షన్ టిమ్స్ సిద్దంగా ఉంటాయన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ, మండప నిర్వాహకులు పోలీసు వారితో సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు.
గణనాథుని శోభాయాత్ర, నిమజ్జన సమయంలో పాటించవలసిన సూచనలు: 1. ఊరేగింపులో డి.జె. లకు అనుమతిలేదు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి డి.జె.లు వినియోగిస్తే, అట్టి డి.జె. లను సీజ్ చేయడంతో పాటు, సంభందిత నిర్వాహకులపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. 2. వినాయక విగ్రహములను తీసుకొనివెళ్లే వాహనములలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి, టపాకాయలు, మండే స్వభావం కలిగిన పదార్థాలు అనగా పెట్రోలు, డీజిల్ మొదలగునవి ఉంచరాదు. 3. విగ్రహాలను తీసుకొని వెళ్లే వాహనాల, డ్రైవర్ల యొక్క పూర్తి వివరాలు పోలీసు వారికి తెలియజేయాలి. వాహనం మంచి కండిషన్ లో ఉండే విధంగా చూసుకోవాలి. 4. నిమజ్జనంలో పాల్గొనే వారు ఎలాంటి మత్తు పదార్థాలు సేవించకుండా నిర్వాహకులు జాగ్రత్తపడాలి. 5. ఎలాంటి వదంతులను నమ్మకూడదు, ఏదైనా సమాచారం తెలిసినా, అసత్య ప్రచారాలు చేసినా అలాంటి వ్యక్తుల వివరాలను డయల్ 100 ద్వారా లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలి. 6. ఊరేగింపులో కుంకుమ, గులార్ మొదలైన రంగులను దారిన పోయే వారిపై చల్లకూడదు.

## వినాయకుడి కృపతో...

## విఘ్నాలు తొలగాలి...శుభాలు కలగాలి



గోషామహల్ గోషామహల్ : దేవతల మొదటి పూజలు అందుకునే వినాయకుడి కృపతో విఘ్నాలన్నీ తొలగినోయి, శుభాలు కలగాలని, దేశంలోని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఆనందమయ జీవనం సాగించాలని నేషనల్ అథ్లెట్ క్రీడాకారిణి కేతావత్ సరస్వతి ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం హనుమాన్ టెక్డి లోని శ్రీయోగేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష మండ పంలో ఆమె వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ అథ్లెట్ క్రీడాకారిణి కేతావత్ సరస్వతి మాట్లాడుతూ దేశ ప్రజ లంతా గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భారతీయ సంస్కృతీ, సంప్రదాయాలను పెంపొందించే విధంగా గణేష్ మండపాలన్నీ ఆధ్యాత్మిక శోభతో అలరారుతున్నాయని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో దైవ భక్తితో పాటు దేశ భక్తిని పెంపొందించేందుకు దోహదం చేస్తాయన్నారు. భక్తితో పూజలు నిర్వహించే భక్తులు అందరిపై వినాయకుడి దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు రాధాకృష్ణ, యశ్ మెహతాలు కేతావత్ సరస్వతిని పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గణేష్ మండప ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.


## మల్కాపూర్ శివారులో మంజీరా పైప్ లైన్ రోడ్డు గోరతి గోరం

సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : మంజీరా పైప్ లైన్ రోడ్డుడామేజ్ తో చాలా ఇబ్బందికరంగా అయింది సుమారుగా 400 ఎకరాల వ్యవసాయ భూమి పనులకు పైప్లైన్ రోడ్డు



ఇరువైపులా చాలా పిచ్చి మొక్కలు చాలా గుంతలుగా రాకపోకలకు వ్యవసాయ దారులకు ఇబ్బందికరంగా ఉన్నందున మల్కాపూర్ శివారులో మూడు కిలోమీటర్ల మేరకు మజీర పైప్లైన్ రోడ్డ రోడ్డును మరువత్తూలు చేపట్టాలి మంజీరా ఫిల్టర్ బెడ్ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ గారిని దృష్టికి తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో మామిడిపల్లి అనిల్ కుమార్ కాంగ్రెస్ యువ నాయకులు మాట్లాడుతూ వెహికల్ పై వెళ్తుంటే గుంతల వలన స్లిప్ పై పడుతున్నారు పోయే రైతులకు కనీసం ఎడ్ల బండ్లు మోటార్ సైకిల్ పోలేని పరిస్థితి అని తెలిపారు సంతోష్ కుమార్ స్పందించి మా జీఎం గారి దృష్టికి తీసుకెళ్తా అని చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మల్కాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడుమహేందర్ రెడ్డి, మంగలి ఈశ్వర్, ఉపసర్పంచ్ డబ్బా అనిల్, కే దేవయ్య, జి ఏసయ్య, ఈ తిమోతి, పి మల్లేశం, ఈ మల్లయ్య, కే సంజీవులు, జి విజయరావు, తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



: తెలంగాణ ప్రభుత్వం రూ. 8000 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టివేయబడుతున్నాయని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు ఫీజులు పెండింగ్‌లో ఉన్నాయని సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు పై చదువులకు వెళ్ళలేక, ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోలేక నరకం అనుభవిస్తున్నారు అని ఆర్ఎస్పీ తెలిపారు.

ఈ సమస్య, రైతుల యూరియా సమస్య కంటే తక్కువేమీ కాదు. రైతులు రోడ్ల మీదికి వస్తున్నారు, విద్యార్థులు రాలేక పోతున్నారు. అంతే తేడా! మా సర్టిఫికెట్లు ఇప్పించాలని అధికారులను అడిగితే వాళ్లేమో ప్రభుత్వాన్ని అడుగమంటున్నారు. ప్రభుత్వాన్ని నడిపే ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డేమో విద్యార్థులకు దొరకరు. పైగా అక్రమ కేసులు పెట్టడంలో బిజీగా ఉన్నారు. మరి విద్యార్థుల భవిష్యత్ ఏం కావాలి? తెలంగాణ ప్రభుత్వానికి అసలు సోయి ఉన్నదా? వెంటనే విద్యార్థుల బకాయిలు చెల్లించి న్యాయం చేయకపోతే, గాంధీ భవన్, ముఖ్యమంత్రి బంగ్లాను ముట్టడిస్తాం జాగ్రత్త అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. రైతులు, విద్యార్థులు మీకు ఓటు వేయలేదా? వారిపై ఎందుకింత నిర్లక్ష్యం? అని రేవంత్ సర్కార్‌ను ఆర్ఎస్పీ నిలదీశారు.

# ప్రజల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం

**ప్రజల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం**

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు**

**చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

**- మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి**

**- కానుకుంటలో వైకుంఠ రథం అందజేత**

**- బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన**

సలాం హైదరాబాద్ ప్రతినిధి :- ప్రజల అభివృద్ధికి ఎల్లప్పుడు తమ వంతు సహకారం ఉంటుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని కానుకుంట గ్రామంలో గ్రామ ప్రజల సౌకర్యార్థం రెండు ముఖ్యమైన కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తన సొంత నిధులతో వైకుంఠ రథాన్ని అందజేశారు. అలాగే మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి సొంత నిధులతో నూతన బస్ స్టాప్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల అవసరాలు తీర్చడం, అభివృద్ధి పనులు చేయడం మా ప్రధాన లక్ష్యం అని అన్నారు. వైకుంఠ రథాన్ని అందజేయడం ద్వారా గ్రామ ప్రజలకు కష్ట సమయాల్లో అండగా నిలుస్తుంది అని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. కానుకుంట గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు తన సొంత నిధులతో నూతన బస్ స్టాప్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశామని అన్నారు. ప్రజల అభివృద్ధికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, వెంకటేష్ గౌడ్, దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, తుపాకులరాజు, మంగయ్య ముద్రిక చారి,క్యాతం బాల్రెడ్డి, చౌదరి శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, దామోదర్ రెడ్డి,పద్మా రెడ్డి,





విశాల్ గౌడ్, భార్గవ్ చారి,శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు,మంగయ్య, గోపాల్, మహేష్, వెంకటేష్, కాంతారావు, యాదయ్య, సత్తయ్య, ప్రకాష్,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యానగర్‌లో ఘనంగా విఘ్నేశ్వర పూజ, అన్నదాన కార్యక్రమం





సలాం హైదరాబాద్ ప్రతినిధి - సంగారెడ్డి జిల్లా

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్ కాలనీలో మంగళవారం వినాయక నవరాత్రి సందర్భంగా విఘ్నేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు, అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాలనీవాసుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వందలాది మంది భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచే పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. భక్తిశ్రద్ధలతో స్వామివారికి నైవేద్యం సమర్పించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ పరమేశం, మున్సిపల్ కమిషనర్ దశరథ్, ఎస్ఐ లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీవాసులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.కాలనీవాసులు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా వినాయక చవితి సందర్భంగా కాలనీలో స్వామివారి ప్రతిష్ఠ చేసి, భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఇది మా ఐక్యతకు నిదర్శనం అని తెలిపారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు.

## కమిషనర్ ను కలిసిన ఫీల్డ్ అసిస్టెంట్లు



సలాం హైదరాబాద్ ప్రతినిధి - జిన్నారం మండలాన్ని మున్సిపాలిటీగా మార్చిన నేపథ్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిలిపివేయడంతో పలు గ్రామాల్లో పథకానికి సేవలందించిన వారి ఉద్యోగాలు ప్రశ్నార్థకంగా మారాయని ఈ మేరకు జిన్నారం మున్సిపాలిటీలో ఏదైనా ఉద్యోగంలో సర్దుబాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ తిరుపతిని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు బుధవారం కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నరేందర్, ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీనివాస్ రమేష్ బాలేష్ పాల్గొన్నారు.

## శాంతి కావాలా..

## సమరమా?: చైనా అధినేత

బీజింగ్ : చైనా దేశ పునరుజ్జీవనం ఆపలేనిదని, ఈ మేరకు వ్యూహాత్మక మద్దతు పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ ( పిఎల్ఏ) అందించాలని, తద్వారా ప్రపంచ శాంతికి, పురోగతికి విస్తృతంగా కృషి చేయవలసిన అవసరం ఉందని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ బుధవారం పిలుపునిచ్చారు. ప్రపంచం ముందు రెండు ఆప్షన్లు మాత్రమే ఉన్నాయని, శాంతాయుద్ధమా, చర్చలాఘర్షణా, ఏం కావాలో తేల్చుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చైనా ఆయుధ ప్రదర్శన ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా జిన్‌పింగ్ పెరేడ్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచస్థాయి శక్తిగా చైనా మిలిటరీ తనకు తాను నిర్మించుకోవాలని, జాతీయ సార్వభౌమత్వానికి, ఐక్యత, ప్రాదేశిక సమగ్రతకు రక్షణగా ఉండాలని సూచించారు.రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై విజయం సాధించడాన్ని ప్రస్తావిస్తూ విదేశీ దురాక్రమణకు వ్యతిరేకంగా విజయం సాధించిన చరిత్ర చైనాదేనని పేర్కొన్నారు. మానవ నాగరికత రక్షణకు, ప్రపంచ శాంతి పరిరక్షణకు యుద్ధంలో చైనా ప్రజలు అసమాన త్యాగాలు చేశారని కొనియాడారు. ప్రపంచం లోని దేశాలు ఒకరికొకరు సమానంగా, సామరస్యంగా, పరస్పర మద్దతుగా వ్యవహరిస్తే సాధారణ భద్రతను కాపాడుకోవచ్చని, యుద్ధానికి మూలకారణం తొలగించవచ్చని సూచించారు. దేశ సైనిక సామర్థ్యాలను మరింత పెంచుతామని, ప్రతిజ్ఞ చేశారు.

## భారత్ ఐటిపై ట్రంప్ కన్ను?

న్యూఢిల్లీ : భారతీయ వస్తువులపై అధికసుంకా లు విధించినా, ఆ దేశం లొంగిరాకపోవడం తో,ఇండియాను శిక్షించేందుకు అమెరికా అ ధ్యక్షుడు డోనాల్ట్ ట్రంప్ కొత్త కుట్రలకు తెరతీస్తున్నట్లు కన్పిస్తోంది. ఐటీ సేవలపై సుంకాల విధింపు, విదేశీ రిమోట్ కార్మికులు సోర్స్ వ్యాపారాల పై ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ కన్నుపడి న ట్లు కన్పిస్తోంది. హెచ్ -1 బి వీసా వ్యవస్థను చక్కదిద్దే ప్రతిపాదనలు, గ్రీన్ కార్డ్ హోల్డర్లు, తా త్కాలిక వీసా కార్మికులపై ఇప్పటికే పెరిగిన లెవీలకు తోడుగా మరో పద్ధతి అన్వేషిస్తున్నారు. అమెరికా సిలికాన్ వ్యాలీ, ఐటీ బూమ్ సాధించడంలో కీలక పాత్రవహించిన ఇంజనీర్లు, కో డర్లు, విద్యార్థులతో సహా కీలకమైన మానవవనరులను టార్గెట్ చేసే ఆలోచనలో ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ ఉంది. ఈ చర్య భారతదేశపు అత్యం త ముఖ్యమైన ఎగుమతి ఇంజిన్‌కు కళ్లెం వేసే విస్తృతమైన కుట్రను సూచిస్తోంది. తదుపరి లక్ష్యం అన్ని అవుట్ సోర్సింగ్ లకు సుంకాలు విధించడం, విదేశాల నుంచి వచ్చే వస్తువుల మాదిరిగానే అమెరికాకు రిమోట్ గా సేవలు అందించే ప్రత్యేక హక్కుకోసం కూడా సుంకం చెల్లించాల్సి ఉంటుందని ప్రముఖ వ్యాఖ్యాత జాక్ పోసోబిక్ సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో పోస్ట్ చేయడంతో దేశవ్యాప్తంగా చర్చ మొ దలైంది.ఈ విధానాన్ని అన్ని పరిశ్రమలకు వ ర్తింప జేయవచ్చునని ఆయన పేర్కొన్నారు.ఇదే పోస్ట్‌ను తర్వాత ట్రేడ్, మాన్యుఫ్యాక్చరింగ్ సీనియర్ కౌన్సెలర్ పీటర్ నవారో కూడా తిరిగి పోస్ట్ చేశారు. ఇవి వైట్ హౌస్‌లోని అత్యంత కీ లకమైన వ్యక్తుల ఆలోచనలను సూచిస్తున్నా యి. ఈ విధానాలు టారిఫ్ తో పడే ప్రభావం ఎంత ఈ విధానాలు అమలవుతే ప్రపంచ అవుట్ సోర్సింగ్ ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపగలవు. విదేశీ రిమోట్ కార్మికులపై సుంకాలు విధించడం వల్ల అమెరికా కంపెనీలకు ఐటీ, బ్యాక్ %-% ఆఫీస్ సేవలను అందించే ఖర్చు పెరుగుతుంది. దీనివల్ల కంపెనీలు కాంట్రాక్టులను పునరాలోచించుకోవడానికి, ధరలు పెంచడానికీ దారితీయవచ్చు.వీటి ప్రభావం సరఫరా చైన్ ను దెబ్బతీస్తాయి. ప్రాజెక్టులు ఆలస్యం కావచ్చు. అమెరికా మార్కెట్ పై ఎక్కువగా ఆధారపడే భారతీయ కంపెనీల లాభాల మార్జిన్ తగ్గిపోయే ప్రమాదం ఉంది. భారతదేశ ఐటీ, సేవలరంగం దాని ఆర్థిక వ్యవస్థకు ఓ మూలస్థంభం. ప్రతి సంవత్సరం లక్షలాది మంది ఇంజనీరింగ్,కంప్యూటర్ సైన్స్ గ్రాడ్యుయేట్లు, ఉద్యోగ రంగంలోకి ప్రవేశిస్తున్నారు. ఐటీ , బిజినెస్ ప్రాసెస్ అవుట్ సోర్సింగ్ సంస్థలకు, స్థిరమైన బలమైన సాంకేతిక ప్రతిభ అందిస్తున్నారు.ఇన్ఫోసిస్, టీసిఎస్, విప్రో, కాగ్నిజెంట్ హెచ్ సిఎల్ వంటి కంపెనీలు అత్యధికంగా హెచ్ -1బి వీసాలను స్పాన్సర్ చేస్తున్నాయి. ఇవి నైపుణ్యం కలిగిన కార్మికులను అమెరికాలో నియమించుకోవడానికి అనేక సంవత్సరాలుగా అనుమతిస్తున్నాయి. భారతదేశం అమెరికాకు చేసే అతిపెద్ద ఎగుమతి వస్తువులు కాదు- నిపుణులైన సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు, డేటా సైంటిస్ట్ లు, ఐటీ కన్సల్టెంట్లు విద్యార్థులు. భారతీయ ప్రధాన ఐటీ సంస్థలు చాలా కాలంగా అమెరికా డిజిటల్ రంగంలో పురోగమన ప్రయత్నాలకు కేంద్రాలుగా ఉన్నాయి. సాఫ్ట్ వేర్ అభివృద్ధి క్లౌడ్ సేవలు, పెద్ద స్థాయిలో వ్యాపార కార్యకలాపాలకు అవుట్ సోర్సింగ్ ను అందిస్తున్నాయి. భారత ఐటీ సేవా రంగంపై సుంకాలను విధించే ఏ చర్య తీసుకున్నా, ఉపాధిరంగం పైనా, భారతదేశ ఆర్థిక వ్యవస్థపైనా తీవ్ర ప్రభావమే చూపగలదు.


SALAM HYDERABADD VOICE OF TELANGANAA
సలాం హైదరాబాద్
తెలుగు డిజిటల్ దినపత్రిక
గురువారం 04 సెప్టెంబర్ 2025

# శనీశ్వరుడి ప్రత్యేకతలు




హిందూ సంస్కృతీ, సంప్రదాయాలలో శనిగ్రహానికి విశిష్టమైన ప్రాధాన్యత వుంది. కాలమానప్రకారం చంద్రదు పక్షంలోని పదమూడవ రోజును త్రయోదశి అని అంటారు. ఇది సంవత్సరంలో పన్నెండుసార్లు వస్తుంది. ఇందులో కొన్నింటికి హిందూ ధర్మంలో ప్రత్యేక విశిష్టత వుంది. శనికి త్రయోదశి అంటే చాలా ఇష్టం. అందుకే శనివారంనాడే శనిగ్రహానికి పూజలు నిర్వహిస్తారు. ఏ త్రయోదశి అయితే శనివారంరోజు సంభవిస్తుందో.. ఆరోజున శని విగ్రహాన్ని "శనీశ్వరుడి"గా పిలుచుకుంటారు. ఇటువంటి సమయంలో శని మానవులు కోరుకున్న యోగాలను అందించి, మూడు దోషాలను దూరం చేస్తాడని ప్రజలు విశ్వసిస్తారు. మొత్తం నవగ్రహాలకు ఈ శనీశ్వరుడు అధిపతి. పురాణాలప్రకారం త్రయోదశినాడు శనైశ్చరుని భక్తితో ఆరాధించిన వారికి ఎటువంటి అవాంతరాలు కలగుండా.. వారికి శుభం జరుగుతుందని తెలిపి వుంది. భూమి సూర్యుని చుట్టూ తిరగడానికి 24 గంటలు పడుతుంది. అదే శనిగ్రహం సూర్యుని చుట్టూ తిరగడానికి ఏకంగా 30 సంవత్సరాల కాలం పడుతుంది. అందుకే శనిగ్రమాన్ని "మందుడు" అని మహర్షులు పేరు పెట్టారు. అంతేకాదు... శనిగ్రహుడు జీవరాసులను సత్యమార్గంలో నడిపించడానికి అవతరించాడని కూడా వారు పేర్కొంటున్నారు. సాధారణంగా చాలామంది శని పేరు వినగానే అందరూ భయపడిపోతారు. ఆందోళనలకు గురి అవుతుంటారు. అయితే ఆయన్ని భక్తితో శ్రద్ధగా కొలిస్తే.. సకలఐశ్వర్యాలతోపాటు శుభాలను ప్రసాదిస్తాడని నమ్ముతారు. శనివారం - త్రియోదశినాడు నల్లటి దుస్తులు ధరించి, శనిస్వామికి నువ్వులనూనెతో అభిషేకం చేయిస్తే సంతోషిస్తాడని భక్తులు నమ్ముతుంటారు. మందపల్లి మందుడు :తూర్పుగోదావరి జిల్లాలోని కొత్తపేట మండలంలో మందపల్లి అనే గ్రామం వుంది. ఈ గ్రామంలోనే ప్రాచీనమైన శనీశ్వరాలయం వుంది. ఈ ఆలయానికి దగ్గరలోనే ధండిచి మహర్షి ఆలయం కూడా వుంది. పురాణాల ప్రకారం.. ధండిచి మహర్షి అసురులను చంపడానికి ఇంద్రుడికి తన వెన్నుముకను దానంగా ఇచ్చాడు. మందపల్లి శనీశ్వర స్వామి ఇతర ఆలయాలకు కాస్తంత భిన్నం. శత్రు, రోగ, రుణ బాధల నుంచి విముక్తి కోసం వేలాదిమంది భక్తులు వస్తుంటారు. జాతక చక్రంలో శనితో సమస్యలున్నవారు కూడా వస్తుంటారు. పూర్వం అశ్వత్థ్, పిప్పలాదులనే రాక్షసులు ఈ ప్రాంతంలో తపస్సు చేసుకునే మునులను సంహరించి వారిని భక్షించేవారట. అప్పుడు వారంతా వెళ్లి అక్కడే పరమేశ్వరుని తపస్సులో ఉన్న శనీశ్వరునితో మొరపెట్టుకున్నారట. వారి ఆవేదనలను విన్న శనీశ్వరుడు ఆ రాక్షసులను హతమార్చాడు. అసుర సంహారం వల్ల కలిగిన బ్రహ్మహత్యాపాతకాన్ని నివారించుకునేందుకు మందపల్లిలో శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజలు చేశాడట. అప్పట్నుంచి ఆ ఆలయం శన్కేశ్చర క్షేత్రంగా పేరుపొందింది. అర్ధాష్టమశనితోనూ బాధపడేవారు ఈ స్వామికి త్కెలాభిషేకం జరిపిస్తే అవన్నీ తొలగిపోతాయని ప్రతీతి. ఇటీవలే కర్ణాటకలోని ఉడుపిలో దేశంలోనే అతిపెద్దద్కెన శనీశ్వరుడి విగ్రహాన్ని (23 అడుగులు) ఆవిష్కరించారు.

## వ్యతిరేకతల నివారణకు క్రీం బగళాయై నమః



పీతాంబరాం తాం ద్విభుజాం త్రినేత్రాం గాత్రగోజ్జ్వలా శిలా ముద్గర హస్తాం చ స్మరేత్తాం బగళాముఖీమ్"జిహ్వాగ్రమాదాయ కరేణ దేవీం వామేన శత్రూన్ పరిపీడయంతీం గదాభిఘాతేన చ దక్షిణేన పీతాంబరాఢ్యాం ద్విభుజాం భజామి"మన చుట్టూ ఉండే ప్రకృతికి సంబంధించిన ఎండ, వాన, చలి వంటి ప్రతికూలతలను తట్టుకోవడానికి మనం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటాం. సాధారణంగా మనం తట్టుకునే శక్తి ఉన్నంత వరకు ఏ అంశమైనా ప్రతికూలత కాదు. మన శరీరం, మనస్సులు తట్టుకోలేనప్పుడు మాత్రమే దానిని 'ప్రతికూలత' అంటాం. ఇవి మన చుట్టూ వుండే వ్యక్తులలో, వాతావరణంలోనే కాకుండా మనలో కామ క్రోధాదుల రూపంలోనూ ఉండవచ్చు. మనలోనూ, మనతోనూ వుండే విరోధుల, వ్యతిరేకతలను మనం నిత్యం అధిగమిస్తుండాల్సి వస్తుంది. అదే విధంగా మాత్సర్యం, ఈర్ష్యాది గుణాలవల్ల మనం పొందే సుఖసంతోషాలు మనం పొందలేకుండా పోయే అవకాశం ఉంది. వాటిని మళ్లీ సాధించుకుంటూ ఉండాలి. మన మనస్సైనా, ఇతరులైనా అనవ సరంగా మాట్లాడటం వల్ల వచ్చే సమస్యలను అధిగమించడానికి కూడా మనం ప్రయత్నిస్తూ ఉండాలి. మానవ మాత్రమైన ప్రయత్నాలన్నీ ఒక స్థాయి దాటిన తర్వాత పనికిరావు. అవతలి వారి వ్యతిరేకతల స్థితి తీవ్రంగా ఉంటున్నప్పుడు మనం శక్తిపైన ఆధారపడక తప్పదు. ఆ శక్తులు అనేక రూపాలలో ఉన్నప్పటికీ వ్యతిరేకతలను నివారించగలిగే ప్రత్యేక శక్తి కలిగిన అమ్మవారు 'బగళాముఖీ దేవి'. ఈ అమ్మవారి స్తోత్రాదులు శ్రద్ధతో ప్రతిరోజూ కదలకుండా కూర్చుని నియమబద్ధంగా పఠిస్తే మనలో, మనతో వున్న వ్యతిరేక ప్రభావాలు పోతాయి. మన మాటకు విలువ పెరుగుతుంది. వాక్కును నియమించే శక్తికూడా వస్తుంది. మనం తట్టుకోలేని వ్యతిరేకతలు మనకు వస్తున్న సందర్భంలో మనం ఈ అమ్మవారిని ప్రతిరోజూ ఒక గంటసేపు నియమబద్ధంగా ప్రార్థించడం వల్ల మేలు కలుగుతుంది. 'క్రీం బగళాయై నమః' అనే మంత్రాన్ని అవసరానుకూలంగా, శ్రద్ధాభక్తులతో జపిస్తే మన చుట్టూ అనవసరంగా మాట్లాడేవారు దూరమవుతారు. మన మాటకు, చేష్టకుకూడా ప్రత్యేక శక్తి ఏర్పడుతుంది. ధర్మబద్ధమైన మన జీవన యానానికి అనుకూలతలు ఏర్పడి, కాలం సుగమం అవుతుంది.

## హడావుడిగా స్నానం చేయడం సరైంది కాదు!



ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రతిఒక్కరికి స్నానం ఎలా చేయాలోనన్న విషయం అస్సలు తెలియదు. హడావుడిగా బాత్‌రూమ్‌లోకి వెళ్లడం, అలా నాలుగు మగ్గులు ఒంటి మీద నీళ్లు చల్లుకుని స్నానం అయ్యిందనిపించుకుని పనులకు బయలుదేరడం.. ఇలా చాలామంది చేస్తుంటారు. మరికొంత మంది అసలు మొత్తం శరీరం తడవకుండానే స్నానం అయిపోయిందనిపిస్తుంటారు. అయితే.. ఈ విధంగా స్నానం ఆచరించడం ఏమాత్రం సరైంది కాదని జ్యోతిష్య నిపుణులు చెబుతున్నారు. స్నానం ఆచరించుటకు సరైన విధి వుంది. దాని ప్రకారం నడుచుకుంటేనే స్నానం ఆచరించినట్లవుతుంది. దీని గురించి తెలుసుకోవడం కంటే.. మరో విషయాన్ని తెలుసుకోవాల్సి వుంది. స్నానాలు పలురకాలుగా వుంటాయి. అవేమిటంటే.. సముద్రస్నానం : స్నానాలన్నింటిలో ఇది ఎంతో శ్రేష్టమైంది. ఎందుకంటే ఆ నీటిలో ఉప్పు ఉంటుంది. ఉప్పు వలన శరీరంలోని మలినాలు పూర్తిగా నశించి.. శుభ్రం అవుతారు. అప్పుడు ఎంతో హాయిగా అనుభూతి పొందుతారు. నదీ స్నానం : సముద్ర స్నానం తర్వాత ఉత్తమమైంది నదీ స్నానం. ఉదయాన్నే నదీ స్నానం చేయటం వలన చర్మరోగాలు దరిచేరవు. నదులు కొండలూ, కోనలు, చెట్లూ అడవుల గుండా ప్రవహించడం వలన వాటిలో ఎన్నోఔషధ విలువలు చేరుతాయి. అందకే నదీ స్నానం ఆరోగ్యదాయకం అని చెప్తారు. పుష్కర స్నానం : పుష్కర సమయంలో స్నానం చేయడం వలన స్త్రీ, పురుషుల చేత పుట్టినప్పటి నుంచీ చేయబడిన పాపం తొలిగిపోతుంది అని నమ్మకం. ఆ సమయంలో మనమే కాదు, ముక్కోటి దేవతలు నదిలో స్నానం ఆచరించి తరిస్తారని భక్తుల విశ్వాసం.
ఇంట్లో స్నానం : పుష్కరస్నానం తర్వాత వచ్చేది ఇంట్లో చేసే స్నానం. ఎక్కువ వేడిగానీ, బాగా చల్లగా ఉన్న నీటితో గానీ స్నానం చేయకూడదు. గోరువెచ్చటి నీటితో స్నానం చేయటం వలన శరీరానికి హాయి చేకూరుతుంది. రోగులు, చిన్నపిల్లలు దీనికి మినహాయింపు. హడావుడిగా కాకుండా ఒక పద్ధతిలో స్నానం ఆచరించాల్సి వుంటుంది. స్నానం చేయటం అనేది ఒక విధి మాత్రమే అనుకుని ముగించుట కన్నా అది ఒక భోగంలా సంతృప్తిగా అనుభవించుట నేర్చుకోవాలి. అందుకే ఆనాడు స్నానఘట్టాలు, స్నానగదులకు మన వారు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి వుంటారు.

# ఇచ్చేది, ఇప్పించేదీ భగవంతుడే!



పూజలు, వ్రతాలు, నోములు, దానాలు వంటి పుణ్యకార్యాలు ఏవి చేసినా కర్త ఏదో ఫలాన్ని ఆశించడం సర్వసాధారణం. కోర్కెలు లేకుండా ఎవ్వరూ సాధారణంగా పుణ్యకార్యాలు చేయరు. ఎవరైనా నిష్కామంగా అవి చేస్తున్నారంటే నిజంగానే వాళ్లు 'భగవద్విజ్ఞానం' పూర్తిగా అర్థమైనవారని తెలుసుకోవాలి. అటువంటివారు చాలా అరుదు. కోర్కెల కోసం పూజా వ్రతాదులు చేసేవారికి తాము పూజిస్తున్నది దేవతలనో, భగవంతుడినో కూడా తెలియని స్థితి ఉంటుందంటే పొరపాటు కాదు. 'ఎవరిని పూజించినా ఆ పరమేశ్వరునికే చేరుతుంది. అందరూ ఒక్కటే. అన్ని మార్గాలూ చివరికి మనలను చేర్చేది ఒకే గమ్యానికి..' ఇటువంటి మాటలు ఈ విషయాన్నే నిరూపిస్తాయి. 'భగవద్గీత'లో శ్రీకృష్ణ భగవానుడు 'దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి' (7-23) అన్న అసలు రహస్యం చెప్పారు. అంటే, 'దేవతలను పూజించేవారు దేవతాలోకాలకు వెళతారు. కానీ, నా భక్తులు నాదైన పరమలోకానికి చేరుకుంటారు' అన్నారాయన. 'అల్పబుద్ధి కలిగిన మానవులే దేవతలను పూజిస్తారు. కానీ, ఆ దేవతలు ఇచ్చే ఫలాలు పరిమితమైనవి, తాత్కాలికమైనవి' అన్న పలుకులు స్వయాన ఆ దేవదేవునివే అంటే మనందరం తప్పక విశ్వసించాలి. 'దేవతారాధకులది అల్పబుద్ధి' అని శ్రీకృష్ణుడు ఎందుకన్నట్టు? నానారకాల దేవతలను పూజించేవారంతా ఎంతో శ్రద్ధతో, ఏకాగ్రతతో, తపస్సుతోనే తమలోని భక్తిని చాటుతుంటారు. దృఢదీక్షలూ చేపడుతుంటారు. వారి భక్తికి, ఉపాసనకు తగ్గట్లుగానే కోర్కెలు సైతం తీరుతూనే ఉంటాయి. దానితో ఆ దేవతల పట్ల వారిలోని శ్రద్ధ మరింత పెరుగుతుంది. కానీ, ఇక్కడ మనం గ్రహించవలసిన సత్యమొకటున్నది. దానినే శ్రీకృష్ణ భగవానుడు వెల్లడించాడు. 'ఎవరేని ఒకానొక దేవతను పూజించగోరగానే నేనే వారి శ్రద్ధను సుస్థిర పరుస్తాను. అలా వారు ఆ దేవతకు అంకితమయ్యేటట్లు చేస్తాను (7-21)'. 'ఇంతటి శ్రద్ధతో వారు ఒక ప్రత్యేకమైన దేవతను పూజించి తమ కోర్కెలను ఈడేర్చుకుంటారు. కానీ, నిజానికి ఆ వరాలన్నీ కేవలం నా ద్వారానే ఇవ్వబడతాయి (7-22)'. చాలామంది ఈ వాస్తవాన్ని తెలుసుకోలేకపోతున్నారు. అందుకే, వారిని 'అల్పబుద్ధి పరులు'గా దేవదేవుడు 'భగవద్గీత'లో అభివర్ణించాడు. పిల్లలు అమ్మను డబ్బు అడిగితే 'నాన్న ఇచ్చిన డబ్బునే' ఆమె వారికిచ్చినట్టు. ఇదీ అలాంటిదే. తనకు 'అమ్మనే డబ్బు ఇస్తున్నదన్న' అమాయకత్వం ఆ పిల్లలది. కానీ, ఎప్పుడైతే వారు జ్ఞానవంతులవుతారో అప్పుడు నాన్నకు ఆధీనులవుతారు. నాన్న నుంచే నేరుగా అన్నీ పొందుతారు. అయినా, ఆ వేళలోనూ అమ్మపట్ల అనురాగంతో, గౌరవంతోనే ఆ పెరిగిన పిల్లలుంటారు. (ఈ రోజుల్లో ఆడవారూ సంపాదిస్తున్నారు అదే వేరే విషయం). అనేకమంది భక్తుల నైజం ఇలానే ఉంటుంది. వారు అందరు దేవతలను ఆరాధించినా పూజించేది భగవంతుడినే. భగవంతుడు- దేవతల సంబంధం గురించిన ఈ విషయాన్ని తెలుసుకోగలగడమే ఇక్కడ ముఖ్యం. ఫలితంగా మనలోని అల్పబుద్ధిని అధిగమించవచ్చు.

నిత్యోనిత్యానాం చేతనశ్చేతనానాం
**ఏకో బహూనాం యో విదధాతి కామాన్ ..**
- కఠోపనిషత్ (2.2.13)

జీవులందరు నిత్యులే. వారిలో మానవులు, దేవతలు కూడా వస్తారు. వారంతా చైతన్యపూర్ణులే. అయితే, నిత్యులలో పరమనిత్యుడు, చైతన్యులలో పరమ చైతన్యపూర్ణుడు భగవంతుడే. ఆతడు మాత్రం ఒక్కడే. మిగిలినవారంతా అనంతసంఖ్యలో ఉంటారు. ఆ ఒక్క భగవంతుడే మిగిలిన అందరి అభీష్టాల (కోరికలు)ను తీరుస్తుంటాడు. నిజానికి సర్వుల సకల అభీష్టాలను తీర్చేది, తీర్చగలిగేది దేవదేవుడైన భగవంతుడు మాత్రమే. ఆయన ఇచ్చిన వాటినే దేవతలు తమ చేతుల మీదుగా భక్తులకు ఇస్తుంటారు. ఇటువంటి 'పరమాద్భుత కర్మలు' చేసే భగవంతుడిని తెలుసుకోవాలంటే 'భగవద్గీత'ను ఆశ్రయించవలసిందే. అప్పుడు 'భగవద్విజ్ఞానం'తో కూడిన భగవదాశ్రయం మనకు లభిస్తుంది. ఫలితంగా ఇహపరాలలో సమస్తాభీష్టాలూ నెరవేరుతాయి.

# హరే రామ హరే రామ- రామ రామ హరే హరే ?



'బ్రహ్మాండ పురాణం'లోని ఈ 'మహామంత్రం'తో కూడిన బృహత్ 'జపయజ్ఞం'లో భక్తులు అధికసంఖ్యలో భాగస్వాములు కావాల్సిందిగా ఒడిశా జగన్నాథపురి స్వామి చిన్మయ కృష్ణదాస ఇటీవల పిలుపు నిచ్చారు. ఈ మంత్రం గొప్పతనం పై పురాణంలో ఎంతో వివరంగా ఉన్నట్టు ఆయన చెప్పారు. '1000 విష్ణు నామాలౌ 1 రామ నామం, 3 రామ నామాలౌ 1 కృష్ణనామం. ఈ 'మహామంత్రం'లో కృష్ణుని నామం 4 మార్లు వుంది. కనుక, 4 కృష్ణ నామాలౌ 12 రామ నామాలు. అలాగే, ఇందులో రామ నామం కూడా 4 మార్లు వున్నందున, 12౦4౯ 16 రామ నామాలౌ 1 'మహామంత్రం'. ఒక రామ నామం వెయ్యి విష్ణు నామాలకు సమానం కాబట్టి, 16 రామ నామాలౌ 16,000 విష్ణు నామాలు. ఈ లెక్కన, 1 మాల (108 పూసలు)౫ 16,000 %ఇ% 108౫ 17,28,000 విష్ణు నామాలు. 16 మాలలౌ 17,28,000%ఇ% 16౯ 2,76,48,000 విష్ణు నామాలు. 'మంత్రాలన్నిటిలోకీ రాజువంటిది ఈ మహామంత్రం. అందువల్లే, కలియుగంలో మానవులకు మోక్షాన్ని చేకూర్చే అత్యంత శక్తివంతమైన మంత్రంగా దీనినే శాస్త్రాలు పేర్కొన్నాయి' అని కృష్ణదాస తెలిపారు. ఈ జపయజ్ఞంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, ఎవరికి వారు తమ శక్తి కొలది 'హరే కృష్ణ' మంత్రాన్ని జపించాలని ఆయన చెప్పారు. 'ప్రతి రోజూ కనీసం 10 నిమిషాలపాటు మంత్రాన్ని జపించవలసిందిగా ఆయన సూచించారు. 2021 ఏప్రిల్ 21 శ్రీరామనవమి వరకు అంతా కలిసి 108 కోట్లమేర జపయజ్ఞంలో భాగస్వాములను చేసేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ జపయజ్ఞంలో పాల్గొనాలను కొనేవారు తత్సంబంధ 'జప క్లబ్' గ్రూప్‌లో చేరవలసి వుంటుంది. ఈ జప ప్రభావం వల్ల కరోనా మహమ్మారి నుంచి విముక్తి మనకు లభించగలదని కూడా కృష్ణదాస విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచంలోని ఎక్కడివారైనా ఈ జపయజ్ఞం బృందంలో చేరవచ్చు. వాట్సాప్ నంబర్: 89197 17982. లింక్స్: ,

# కర్మ ఫలితమే అదృష్టం

"మనం జీవితంలో ఆచరించే కర్మను బట్టే మన అదృష్టం ఆధారపడి ఉంటుంది. ఇదే జీవిత రహస్యం. అందుకే ఎవరి అదృష్టం వారి చేతల ద్వారానే నిర్ణయించబడుతుంది కానీ మరేది కాదు" అంటారు మహాత్మా కబీరు. శక్తి వంచన లేకుండా చేసే కృషి వల్లే అదృష్టం కలుగుతుందనేది కబీరు అభిప్రాయం. కష్టేఫలే, కృషితో నాస్తి దుర్భిక్షం అని మన పెద్దలు చెప్పిందీ ఇదే. మనిషి జీవితం ఎన్నెన్నో మలుపులు తిరుగుతుంటుంది. ప్రతి మలుపూ ఏదో ఒక ప్రభావాన్ని చూపుతుంది. మనం చేసే మంచి పనులు మన అదృష్టాన్ని నిర్ణయిస్తాయని కొందరంటే మనం గతంలో చేసుకున్న దాన్ని బట్టే ఈ స్థితి అని మరికొందరంటారు. విష్ణుమూర్తి ఈ భూమ్మీద రామునిగా అవతరించి.. తనకు ఎదురైన కష్టాలను సహనంతో ఎదుర్కొని, నిరంతరం సత్కర్మలను ఆచరించి పురుషోత్తముడయ్యాడు. శ్రీకృష్ణుడు కూడా.. అదృష్టం కోసం ముక్కుమూసుకుని తపస్సు చేయాలని చెప్పలేదు. పూజలు, వ్రతాలు, ఉపవాసాలు చేయాలని బోధించలేదు. సంసారం దుఃఖసాగరమని నిరాశపడకుండా మనిషి సహజ స్వభావమైన కర్మ చేయాలని, ఆ చేసేదేదో మంచి కర్మ చేయాలని అర్జునికి బోధిస్తాడు. అంటే మంచి పనులే మనిషికి అదృష్టాన్ని తెచ్చిపెడుతూ మనిషి సుఖసంతోషాలతో జీవించే అవకాశం కల్పిస్తుందని పరమాత్ముని బోధనసారం. "మనిషి నిస్వార్థంతో చేసే మంచి పనుల వల్లే మంచి ఫలితం సిద్ధిస్తుంది. సిద్ధాంతాలు, మతాచారాలకు అతీతంగా.. అనుక్షణం స్వార్థ రహితమైన కర్మను ఆచరించడమే ప్రతి మనిషి పరమావధి. అలా చేయడంవల్ల ఒనగూరే ఫలితాలెన్నో!" అన్నారు స్వామి వివేకానంద. ఒక్కొక్కప్పుడు మంచి పనులతో మనిషి కష్టాలెదుర్కొనే పరిస్థితి రావచ్చు. అలాంటి సందర్భాల్లో ధైర్యంగా వాటిని ఎదుర్కొంటే అంతిమంగా మంచి ఫలితమే లభిస్తుంది.
సత్య హరిశ్చంద్రుడు తాను ఇచ్చిన మాటను నెరవేర్చడం కోసంఅష్టకష్టాలను భరించడమే గాక, భార్యాబిడ్డలను సైతం అమ్ముకున్నాడు. తాను కాటికాపరిగా మారాడు. ఎన్ని కష్టాలెదురైనా.. సత్యాన్ని విడువకుండా ప్రయత్నించి భగవత్ సాక్షాత్కారాన్ని పొందాడు. అదీ సత్కర్మల శక్తి.

SALAM HYDERABAD VOICE OF TELANGANAA
సలాం హైదరాబాద్
తెలుగు డిజిటల్ దినపత్రిక
గురువారం 04 సెప్టెంబర్ 2025

## ఎడిటోరియల్

# కుల వివక్ష లేనిదెక్కడ?

భారతదేశంలో కులవ్యవస్థ ఉన్నంతకాలం విప్లవం సాధ్యపడదు అని ఓ కమ్యూనిస్టు యోధుడు అన్నట్లుగా ఎక్కడో చదివిన జ్ఞాపకం. ఎంతో అనుభవం, అధ్యయనంతో చెప్పిన ఈ మాట అక్షరాలా నిజమే అని మన నడకనే తెలియజేస్తోంది. తరతరాలుగా వస్తున్న పెత్తనాన్ని వదులుకోవడానికి పైకులాలు సిద్ధపడడం లేదు. ఉన్నత కులాల చేతుల్లో నాయకత్వం, ఆధిపత్యం ఉన్నంతకాలం దిగువ కులాల బతుకుల్లో మార్పు రావడం అసంభవం. పైవారు తమ పెత్తనాన్ని వదులుకోరు. కిందివాళ్లకు నాయకత్వ అవకాశాలు లభించవు. కులమే ఈ దేశంలోని మనుషులను ఎన్నడూ అతుక్కోలేని ముక్కలుగా విడదీస్తోంది.పుట్టుకతోనే కులం ముద్ర పడుతుంది కాబట్టి మనిషి గుర్తింపు ఇక్కడ కులంతోనే మొదలవుతుంది. కులం ఎంతదాకా మనిషిలోకి చొచ్చుకుపోయిందంటే వ్యక్తి ప్రవర్తనలోను అది ప్రతిఫలిస్తుంది. జన్యువులో, రక్తంలో ఇంకిపోయినట్లు కులం ఛాయలు మనిషి నడవడికలోనూ గమనించవచ్చు. ఒకరి మాట, మర్యాద తీరును తప్పుపడుతూ 'ఆ కులమే అంత!' అని అంటుంటారు. అంటే కులం మనిషి వ్యక్తిత్వ నిర్మాణంలోనూ, మూర్తిమత్వంలోనూ ప్రభావం చూపుతోందన్నమాట. అందుకే ఎవరైనా తాను డికాస్టిపై అయ్యాను అని చెప్పినా ఆయన ప్రవర్తనలో కులం లక్షణాలు చచ్చిపోవు. కులాంతర వివాహాల్లో సైతం దొరికిన సంబంధాన్ని బట్టి కిందికులాల వాళ్లు పైకెదిగినట్లు సంబరపడితే, పైకులాలవాళ్లు ఏదో త్యాగం చేసినట్లు భావిస్తారు. పై కులాలవారికి ఉన్నంత సామాజిక భద్రత, నలుగురిలో తిరిగే ధీమా నిమ్నజనాలకు ఉండదు. పైవారి నడక, చూపు, మాట అన్నీ ఓ లెవల్లో ఉంటాయి.కులం పేరు చెప్పుకోడానికి ఆసక్తి చూపుతారు. అదే కింది వారికైతే ఒకరి ఇంట్లోకి అడుగుపెట్టాలన్నా బెదురే. చేయి కలపాలన్నా జంకే. నీళ్లు తాకడానికి భయం. కులం ప్రస్తావన రాకుండా గడిస్తే బాగుండు అని కోరుకుంటారు. అడిగితే చెప్పడానికి ముందే వెన్నులోవణుకు మొదలవుతుంది. నేను ఫలానాఅని చెప్పగానే ఎదుటి వారి ముఖంలో మారే వర్ణాలు చూసి మనసు తల దించుకుంటుంది. సరే.. నిన్ను పక్కన కూచోనిస్తాను లే, మా కప్పులో టీ పోస్తానులే అనే గొప్ప దయగల చూపు నిలువునా దహించివేస్తుంది. ఈ మంట తాకాలంటే కింది కులంలో పుడితే తప్ప అర్థం కాదు. ఆ వివక్ష ఒకరికి నోటితో చెబితే తలకెక్కేది కాదు. గాయపడ్డవాడికే ఆ బాధ తెలిసినట్లు కులం తక్కువ వారికే ఆ చీత్కారాల, అమర్యాదల నొప్పి తెలుస్తుంది. ఉద్యోగాలు చేసే చోట రిజర్వేషన్ గాడు అని చిన్నచూపు చూస్తారు.

# హద్దులు దాటుతున్న విదేశాంగ విధానం

%ఏడేళ్ల తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ చైనా పర్యటనకు వెళ్లడం, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో సమావేశం కావడం పట్ల మొత్తం ప్రపంచం ఆసక్తిగా గమనించింది. దీనిని భారత్ దౌత్య విజయంగా చెప్పుకున్నప్పటికీ, ఈ శిఖరాగ్ర సమావేశం మోడీ విదేశాంగ విధానంలో (%×అఒఖుఅ టశీతీవఱస్త్రఅ జూశీశ్రీఱఛ%) ఒక ఇబ్బందికరమైన నమూనాను వెల్లడిస్తుంది. ఇది భారతదేశ వ్యూహాత్మక ప్రయోజనాల కంటే అంతర్జాతీయంగా వ్యక్తిగత ప్రతిష్ఠను పెంచుకొనే ప్రయత్నంగా పలువురు చూస్తున్నారు. మొదటి నుండి అంతర్జాతీయ ప్రాముఖ్యత కోసం మోడీ పడుతున్న తపన అందరికీ తెలిసిందే. విదేశీ పర్యటనల ద్వారా ఆయన భారత్‌కు ఎటువంటి ప్రయోజనం చేకూరుస్తున్నారో గాని, అందుకోసం వెచ్చిస్తున్న వనరులు అన్ని రికార్డులనూ అధిగమిస్తున్నాయి.
'విశ్వగురు' వాక్చాతుర్యంతో భారతదేశ సార్వభౌమత్వాన్ని ప్రాంతీయ పరిస్థితుల విషయంలో రాజీపడే విధంగా వ్యవహరిస్తున్నారా? అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. విదేశాంగ విధాదాన్ని(%×అఒఖుఅ టశీతీవఱస్త్రఅ జూశీశ్రీఱఛ%) ఓ ప్రజాసంబంధాల ప్రక్రియ స్థాయికి కుదించి, వ్యూహాత్మక ఎత్తుగడలకు ఆస్కారం లేకుండా చేస్తున్న ధోరణులు కనిపిస్తున్నాయి. చైనా పర్యటనకు కొద్దీ రోజులముందు చైనా 'వన్ నేషన్ పాలసీ'కు ఆమోదం తెలపడం ద్వారా తైవాన్‌ను ఆ దేశం ఆక్రమించుకొనేందుకు భారత్ ఆమోద ముద్ర వేసినట్లయింది. 1950లలో టిబెట్ ను చైనా ఆక్రమించుకోవడాన్నీ గుర్తించడం ద్వారా నెహ్రూ ప్రభుత్వం ఎటువంటి ఘోరమైన వ్యూహాత్మక తప్పిదం చేసిందో ఇప్పుడు కూడా అటువంటి పొరపాటు వైపు పయనిస్తున్నట్లు ఆందోళన వ్యక్తం అవుతున్నది.ప్రధాని పదవి చేబడుతూ ప్రకటించిన 'పొరుగువారు మొదట' విధానం పతనం నుండి సుంకాలపై అమెరికాతో పెరుగుతున్న ఉద్రిక్తత వరకు, వరుసగా దౌత్యపరమైన పొరపాట్లు భారత్ ప్రయోజనాలకు తీవ్రమైన విఘాతం కలిగిస్తున్నాయి. ప్రపంచ నాయకుడిగా తనను తాను ప్రచారం చేసుకోవడానికి తీవ్రంగా ప్రయతిస్తూ దేశాన్ని మరింత సంక్లిష్టమైన భౌగోళిక రాజకీయ దృశ్యంలో దుర్బలంగా మారుస్తుందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.భారతదేశ ప్రపంచ ఆకాంక్షలు, దాని పొరుగు, అంతర్జాతీయ సంబంధాల వాస్తవాలతో ఢీకొంటున్నందున, భారత్ దౌత్యవిధానాలు గతంలో ఎన్నడూ లేనంతటి పరీక్షకు గురవుతున్నాయి. గత 12 సంవత్సరాలుగా ప్రధానమంత్రి మోడీ ఏ ఇతర దేశంతో కంటే అమెరికాతో సంబంధాలను ఏర్పరచుకోవడంలో ఎక్కువ దృష్టి సారించారు. తరచుగా 'నా స్నేహితుడు డొనాల్డ్ ట్రంప్' అంటూ అమెరికా అధ్యక్షుడితో తన సాన్నిహిత్యాన్ని చాటుకునే ప్రయత్నాలు వీలుచిక్కినప్పుడల్లా చేస్తూ వచ్చారు.అయితే ఆ ప్రయత్నాలు అన్ని ఇప్పుడు వృథాగా కనిపించడమే కాకుండా, ప్రతికూల ఫలితాలను కూడా కలిగిస్తున్నాయి. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ పదే పదే చెబుతున్నారు. కానీ సిమ్లా ఒప్పందం తర్వాత, పాకిస్తాన్‌తో మన ద్వైపాక్షిక విషయాల్లో (%×అఒఖుఅ టశీతీ-వఱస్త్రఅ జూశీశ్రీఱఛ%) మూడవ పక్షం జోక్యం చేసుకోవడానికి అనుమతించరాదనే స్థిరమైన విధానాన్ని భారత్‌లోని ప్రతి ప్రభుత్వం అనుసరిస్తూ వస్తున్నది. అయినప్పటికీ, రెండు దేశాల మధ్య అకస్మాత్తుగా కాల్పుల విరమణ జరిగింది. ఇది దేశాన్ని ఆశ్చర్యపరిచింది. ట్రంప్ దానికి తాను మధ్యవర్తిత్వం వహించానని గొప్పలు చెప్పుకుంటున్నారు. అయితే మోడీ మౌనంగా ఉండిపోవడంతో మరిన్ని అనుమానాలు చెలరేగాయి.నేరుగా, సున్నితంగానైనా ఇప్పటివరకు ట్రంప్ తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని చెప్పలేకపోతున్నారు. కేవలం పాకిస్తాన్ వచ్చి సాగిలపడటం తప్ప మరెవ్వరి ప్రమేయం లేదంటూ పరోక్షంగా చెబుతున్నారు. ఈ విషయమై విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి చివరికి ఒక ప్రకటనను విచిత్రంగా హిందీలో చదివారు. ఇంగ్లీషులో ఎందుకు చదవలేదు? బహుశా ట్రంప్ అర్థం చేసుకోరని ఆయన భావించి ఉండవచ్చు. కానీ ప్రతిదీ అనువదిస్తారని, సందేశం వారికి ఎలాగైనా చేరుతుందని తెలియదా? ఆ నిశ్శబ్దం, తప్పుడు అంచనాలు పరిస్థితిని మరింత దిగజార్చాయి. కొన్ని రోజుల క్రితం, అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ రష్యా నుండి భారతదేశం ముడి



చమురు దిగుమతులకు సంబంధించి చాలా వివాదాస్పద ప్రకటన చేశారు.ఆయన రెండు లేదా మూడు క్లిష్టమైన విషయాలను ఎత్తి చూపారు.మొదటిది, భారతదేశం తన మొత్తం చమురు దిగుమతుల్లో ఒక శాతం కంటే తక్కువ రష్యా నుండి కొనుగోలు చేసినప్పటికీ, ఆ సంఖ్య ఇప్పుడు 40 శాతానికి పెరిగింది. మన విదేశాంగ మంత్రి (%×అఒఖుఅ టశీతీవఱస్త్రఅ జూశీశ్రీఱఛ%) భారతదేశం కంటే రష్యా నుండి చైనా ఎక్కువ చమురు కొనుగోలు చేస్తుందని చెప్పడం ద్వారా అందరి దృష్టి మళ్ళించడానికి ప్రయత్నిస్తున్నారు. కానీ అది వాస్తవం కాదు. చైనా దిగుమతులు కేవలం 13% నుండి 16 శాతానికి పెరిగాయి. అయితే మనది విపరీతంగా పెరిగింది. బెసెంట్ ఇంకా మాట్లాడుతూ, ఈ చవకైన రష్యన్ ముడి చమురును ఒక పారిశ్రామిక సమూహానికి మళ్ళించారని, వారు దానిని తక్కువ ధరలకు కొనుగోలు చేసి, అంతర్జాతీయ మార్కెట్‌లో అధిక ధరలకు తిరిగి విక్రయించారని, ఓ అంచనా ప్రకారం 16 బిలియన్ డాలర్ల లాభం పొందారని వెల్లడించారు.

అంటే, రష్యా నుండి చవకైన ధరలకు పొందిన ముడి చమురు నుండి ప్రయోజనం భారతీయ వినియోగదారులకు ఒక రూపాయి కూడా లభించడం లేదు.

అన్ని లాభాలు ఒకే పారిశ్రామిక సంస్థకు వెళ్ళాయి. అదే సమయంలో, ప్రభుత్వంలోనే (జాతీయ భద్రతా సలహాదారు) అజిత్ దోవల్, ఎస్. జైశంకర్ మధ్య ఘర్షణ గురించి వార్తలు వెలువడుతున్నాయి. జైశంకర్ కుమారుడు ధ్రువ్ వాషింగ్టన్‌లోని అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఒఆర్ఎఫ్)కు నాయకత్వం వహిస్తుండగా, దోవల్ కుమారుడు శౌర్య ఇండియా ఫౌండేషన్‌లో కీలకపాత్ర వహిస్తున్నారు. భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని మనోహర్ పారికర్ ఫౌండేషన్‌ను విస్మరించి, ఒఆర్ఎస్‌కు జైశంకర్ ప్రభుత్వ నిధులను పెద్ద మొత్తంలో వెచ్చిస్తున్నారు. ప్రతి ఏడాది ఢిల్లీలో అంతర్జాతీయ నాయకులతో ప్రసంగాలు ఏర్పాటు చేస్తున్నారు. అమెరికాలో ఆ సంస్థ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. మోడీ ప్రభుత్వ వ్యతిరేక ప్రచారంలో పేరొందిన ఒఆర్ఎఫ్ కు విదేశాంగ మంత్రి ఓ విధంగా పోషకుడిగా ఉండటం వివాదాలు రేకెత్తిస్తోంది.
మరోవంక, చైనా పర్యటన సందర్భంగా చైనా అధ్యక్షుడితో పాటు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మంతనాలు జరపడం ద్వారా ట్రంప్ విసురుతున్న సుంకాల సవాళ్లకు సమాధానంగా మోడీ ఘనమైన దౌత్యం ప్రదర్శిస్తున్నారని మన దేశంలో చాలామంది సంబరపడిపోతున్నారు. అయితే, ఉక్రెయిన్ యుద్ధంలో సైనికంగా, ఆర్థికంగా భారీ నష్టాలు ఎదుర్కొంటున్న రష్యా పశ్చిమ దేశాల ఆర్థిక ఆంక్షలతో ఇప్పుడు చైనా మద్దతుపై గతంలో ఎన్నడూ లేని విధంగా ఆధారపడి ఉంది. అందుకనే అమెరికాకు వ్యతిరేకంగా భారత్‌ను పుతిన్ ఆదుకునే అవకాశాలు ప్రస్తుతం తక్కువనే గుర్తించాలి.మరోవంక, గాల్వాన్ లోయ ఘర్షణల తర్వాత ప్రస్తుతం భారత్- చైనాల మధ్య సామరస్య వాతావరణం నెలకొంటున్నట్లు కనిపిస్తున్నా తమ ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు ఏ విధంగా తీసుకెళ్ళలో తెలియని గందరగోళంలో రెండు దేశాలు చిక్కుకున్నట్లు కనిపిస్తున్నారు. గత నెల భారత్‌లో పర్యటించిన చైనా విదేశాంగ మంత్రి సరిహద్దు సమస్యలనుండి తమ సంబంధాలు ముందుకు వెళ్లాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. అంటే సరిహద్దులో సమస్యలు పరిష్కరించుకోవడం దాదాపు అసాధ్యంగా గుర్తించినట్లు స్పష్టం అవుతుంది.భారత్ పాకిస్థాన్, భారత్- బంగ్లాదేశ్ సరిహద్దుల మాదిరిగా భారత్- చైనా సరిహద్దులు మైదాన ప్రాంతాల్లో లేవు. ఏది ఎవ్వరి భూభాగంలో నిర్ధారణకు రావడం రెండు దేశాలకు క్లిష్టమైన అంశమే. మరోవంక సైనికంగా, రాజకీయంగా వ్యూహాత్మక అంశాలను ఇమిడి ఉన్నాయి. రెండు దేశాల ఆర్థిక, వాణిజ్య ప్రయోజనాలు సైతం మిళితమై ఉన్నాయి. అరుణాచల్‌ప్రదేశ్‌లో భారీ భూభాగం తమదే అని చైనా వాదిస్తున్నది. రెండు దేశాల మధ్య భూభాగాల గురించి వివాదాలు బ్రిటిష్ పాలనా సమయంలోనే, చైనాలో కమ్యూనిస్ట్ ప్రభుత్వం ఏర్పాటు కానప్పటి నుండే ఉంటూ వచ్చాయి. వాటి పరిష్కారంకోసం అప్పట్లోనే పలు ప్రయత్నాలు జరిగాయి. కానీ ఏవీ ఫలించలేదు. అయితే ప్రధానిగా రాజీవ్ గాంధీ చైనాలో పర్యటించి చర్చల ద్వారా సరిహద్దుల సమస్యలు పరిష్కరించుకొందామని ఒప్పందం చేసుకొని, అందుకోసం ఓ యంత్రాంగం ఏర్పాటుకు అంగీకరించినప్పటి నుండి సరిహద్దుల్లో రెండు దేశాల సైనికుల మధ్య ఎప్పుడూ కాల్పులు జరగలేదు. కేవలం 2022లో గాల్వాన్ లోయలో ఘర్షణ చోటుచేసుకుంది. అందుకు ప్రధాన కారణం చైనాను సైనికంగా కట్టడి చేయడం కోసం అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా కలిసి ఏర్పాటు చేసిన క్వాడ్ కూటమిలో భారత్ చేరడంతో రెచ్చగొట్టే చర్యగా చైనా ఉపక్రమించి ఉండవచ్చనే అభిప్రాయం కలుగుతుంది.మరోవంక, వాణిజ్య సంబంధాల విషయంలో సైతం అమెరికాతో కంటే భిన్నమైన పరిస్థితి నెలకొంది. అమెరికా భారత్ నుండు అత్యధిక దిగుమతులు చేసుకుంటున్నామని, ఆ మేరకు ఎగుమతులు ఆ దేశానికి చేయలేకపోతున్నామని సుంకాల అస్త్రాలు ప్రయోగిస్తుంటేటీ చైనా నుండి భారత్ దిగుమతులు ప్రతి ఏడాది పెరుగుతున్నాయి. కానీ ఆ మేరకు మన ఎగుమతులు పెరగడం లేదు. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి పొరుగు దేశాలతో సంబంధాలు పెంచుకునేందుకు చేస్తున్న ప్రకటనలు ఆచరణకు నోచుకోవడం లేదు. దక్షిణ ఆసియాలో చైనా ఆధిపత్య ధోరణులను కట్టడి చేయడంలో భారత్ వైఫల్యమే అందుకు కారణం. అయితే చైనాతో దౌత్య సంబంధాలను మెరుగుపర్చుకోవాల్సిన అవసరాన్ని విస్మరించలేము. కానీ, వ్యక్తిగత ప్రచారానికి ప్రాధాన్యత ఇవ్వడం కాకుండా స్పష్టమైన, దీర్ఘకాల వ్యూహాత్మక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవలసిన అవసరం గుర్తించాలి. ఏదిఏమైనా మోడీ చైనా పర్యటన భారత విదేశాంగ విధానాన్ని మరింత గందరగోళానికి నెట్టివేసిన్నట్లు స్పష్టం అవుతున్నది.

# బీహార్ ఇసికి ఇదో అగ్నిపరీక్ష

బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ఓటర్ జాబితాపై అభ్యంతరాలు, మార్పులు, చేర్పుల దరఖాస్తులను గడువు ముగిసిన తరువాత కూడా పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీం కోర్టు సెప్టెంబర్ 1న ఇచ్చిన తీర్పు జాబితా నుంచి మినహాయించిన ఓటర్లకు ఒక అవకాశంగా పేర్కొనవచ్చు. దీనికి స్పందనగా ఎన్నికల కమిషన్ కూడా గడువు తరువాత వచ్చిన అభ్యంతరాలను, మార్పులు, చేర్పులను పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేసింది. అయితే వాటిని ఓటర్ జాబితా ఖరారైన తరువాతనే పరిగణనలోకి తీసుకుంటామని పేర్కొంది. నామినేషన్ల దాఖలు చివరి తేదీ వరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీం కోర్టుకు ఎన్నికల కమిషన్ తెలియజేసింది. ఇది స్వాగతించదగిన చర్య. దీనివల్ల జాబితా నుంచి మినహాయింపు పొందిన ఓటర్లు తమ ఆధార్ కార్డు ద్వారా జాబితాలో తిరిగి చోటు పొందవచ్చు. అయితే ఎన్నికల కమిషన్ వెల్లడించిన సంఖ్యలు అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఫారమ్ 6 ఉపయోగించి కొత్తగా 15 లక్షల మంది ఓటర్లు నమోదు కాగా, తొలగించబడిన 65 లక్షల ఓటర్లలో కేవలం 33,000 ఓటర్లే తమను తిరిగి చేర్చుకోవాలని దరఖాస్తులు చేయడం గమనార్హం. ఈ భారీ వ్యత్యాసం ఈ రెండు కేటగిరీ ఓటర్లు ఫారం 6 నే ఉపయోగించడంతో కోర్టుకు సమర్పించిన డేటాలో గందరగోళానికి దారితీసింది. దీంతో ఎన్నికల కమిషన్‌కు, రాజకీయ పార్టీలకు మధ్య పెద్ద వివాదం చోటుచేసుకుంది. జాబితా నుంచి మినహాయించిన ఓటర్లకు సహకరించడంలో పార్టీలు విఫలమయ్యాయని ఎన్నికల కమిషన్ వాదిస్తోంది. తాము అభ్యంతరాలను సమర్పించినా బ్లాక్ స్థాయి అధికారులు సరిగ్గా పరిశీలించడం లేదని పార్టీలు ఆరోపిస్తున్నాయి. అవకతవకలపై తమ పార్టీకి చెందిన బూత్‌స్థాయి ఏజెంట్లు ఎన్నికల సంఘానికి 89 లక్షల ఫిర్యాదులు సమర్పించారని, కానీ వాటన్నిటినీ ఎన్నికల కమిషన్ తిరస్కరించిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పవన్ ఖేడా ఆరోపించారు. ఈ సవాళ్లను గమనించిన సుప్రీంకోర్టు బీహార్‌లోని ఓటర్లుకు, పార్టీలకు సహకరించడానికి పారా లీగల్ వాలంటీర్లను వినియోగించుకోవాలని బీహార్ రాష్ట్ర లీగల్ సర్వీస్‌కు మార్గదర్శకాలు జారీ చేసింది. దీనిపై రహస్య నివేదికను జిల్లా జడ్జిలకు సమర్పించాలని ఆ వాలంటీర్లకు ఆదేశించింది. ఈ విధంగా కోర్టు జోక్యం



చేసుకోవడం డేటా ఆధారిత పరిశోధనలను ప్రతిబింబిస్తుంది. అలాగే జాబితాలోంచి ఓటర్ల మినహాయింపులో అసాధారణ పద్ధతులను అవలంబించారని ఆంగ్లపత్రిక కథనం వెలువడడం కూడా సుప్రీం కోర్టు గమనించింది. తొలగించిన ఓటర్ల వివరాలను ఎన్నికల కమిషన్ సమర్పించగా వాటిని పరిశీలిస్తే ఎన్నో లోపాలు కనిపించాయని ఆ పత్రిక తన అధ్యయనంలో పేర్కొంది. పోలింగ్ స్టేషన్లవారీగా ఈ వివరాలు వెల్లడయ్యాయి. 80 పోలింగ్ స్టేషన్ల పరిధిలో యువత మరణాలే అత్యధికంగా ఉన్నాయని ఎన్నికల కమిషన్ పేర్కొం ది. 127 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల తొలగింపులో లింగ వ్యత్యాసం భారీగా కనిపించింది.7216 పోలింగ్ స్టేషన్ల పరిధిలో అత్యధిక మరణాలు చోటు చేసుకున్నాయని పేర్కొంది. 973 పోలింగ్ కేంద్రాల పరిధిలో నూటికి నూరు పాళ్లు మృతులైన ఓటర్లే జాబితానుంచి తొలగించబడ్డారని ఎన్నికల కమిషన్ పేర్కొంది. 5084 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఓటర్ల గైరుహాజరు అత్యధికంగా నమోదైంది. 663 పోలింగ్ కేంద్రాల పరిధిలో మహిళా ఓటర్లు శాశ్వతంగా మరో ప్రాంతానికి తరలిపోయినట్టు గుర్తించడమైంది. క్షేత్రస్థాయి అధ్యయనాలే ఈ పొరపాట్లను ఎత్తి చూపాయి. భారీ ఎత్తున పొరపాట్లను సవరించడం తప్పనిసరి. సంకుచిత రాజకీయాలకు అతీతంగా, వాస్తవంగా తొలగింపబడిన అసలు సిసలైన ఓటర్లకు సహాయంగా రాజకీయ పార్టీలు క్రియాశీలకంగా వ్యవహరించవలసిన బాధ్యత ఉంది. భాగస్వాములందరి నుంచి అటువంటి పౌర బాధ్యత ప్రజాస్వామ్య ప్రక్రియలో అవసరం.ఇక ఎన్నికల కమిషన్ కూడా తన బాధ్యతలను పకడ్బందీగా నెరవేర్చక తప్పదు. ముసాయిదా జాబితాలోంచి తొలగించబడ్డ ఓటర్లలో 99.5% మందిని ఆధార్ ప్రామాణిక ధ్రువపత్రంగా పరిగణించాలి. మినహాయింపు పొందిన ఓటర్లు తమ ఆధార్ కార్డు తగిన ప్రూఫ్‌గా తమ అభ్యంతరాలను సమర్పించవచ్చు. ఇప్పటికే ముసాయిదా జాబితాలో ఉన్న ఓటర్లకు అధికారికంగా ఇది సరిపోతుంది. బీహార్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అనుభవం భవిష్యత్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు పాఠంగా ఉపయోగపడుతుంది. దీర్ఘకాలం పాటు విస్తరించిన ఓటర్ల జాబితాల సమగ్ర సవరణకు అనుకూలంగా ఎన్నికల కమిషన్ తన సాంకేతిక పరిజ్ఞానాన్ని, అతి స్వల్ప గడువు విధానాన్ని, ఎన్నికల కమిషన్ నిషేధించవలసిన అవసరం ఉంది. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను తనిఖీచేసే విధానాన్ని అవలంబించాలి.అంతే తప్ప ఆదరాబాదరాగా ఓటర్ల జాబితాల ప్రక్రియను చేపడితే స్వచ్ఛమైన, స్పష్టమైన ఓటర్ల జాబితా తయారు కాదు. దానివల్ల ఓటర్ల హక్కుల కన్నా పరిపాలనా సౌలభ్యానికే ప్రాధాన్యం ఇచ్చినట్టు అవుతుంది. ఇదిలా ఉండగా బీహార్‌లో మహాగట్ బంధన్ ఆధ్వర్యంలో లోక్‌సభ విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ అధికార్ యాత్ర ఓట్ల చోరీ డొల్లతనాన్ని బయటపెట్టింది.

# రూ.411తో.. చేతికి రూ.43 లక్షలు.. పోస్టాఫీస్‌లో సూపర్ స్కీమ్..




రోజుకు కేవలం రూ.411 ఆదా చేయడం ద్వారా మీరు 15 ఏళ్లలో రూ.43 లక్షలను సంపాదించొచ్చు. వీటికి పన్ను కూడా ఉండదు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ మొత్తం డబ్బు కావాలనుకునేవారికి పోస్ట్ ఆఫీస్ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకం బెస్ట్ స్కీమ్ అని చెప్పొచ్చు. ఆ వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.. : రూ.411తో.. చేతికి రూ.43 లక్షలు.. పోస్టాఫీస్‌లో సూపర్ స్కీమ్..%ప్రస్తుత కాలంలో పోస్టాఫీస్ పథకాలు అంటేనే బెస్ట్ ఆప్షన్‌గా మారుతున్నాయి. ఇప్పటికే ఎంతో మంది ఈ పథకాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. మీరు సురక్షితమైన, లాభదాయకమైన పెట్టుబడి కోసం చూస్తున్నట్లయితే పోస్ట్ ఆఫీస్ పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకం మీకు బెస్ట్ ఆప్షన్. ఈ పథకం ద్వారా మీరు చిన్న పొదుపుతో భవిష్యత్తులో పెద్ద మొత్తాన్ని పొందవచ్చు. ఈ పథకం ఎలా ఉంటుంది. దాని వల్ల కలిగే ప్రయోజనాలు, ఎలా రూ.43 లక్షలు సంపాదించవచ్చో తెలుసుకుందాం.

పీపీఎఫ్ అనేది కేంద్రం సపోర్ట్‌తో నడిచే ఒక పొదుపు పథకం. ఇది రిస్క్ లేకుండా పెట్టుబడి పెట్టాలనుకునే వారికి, పన్ను ప్రయోజనాలు కోరుకునే వారికి, దీర్ఘకాలిక లక్ష్యాలు ఉన్నవారికి చాలా అనుకూలంగా ఉంటుంది. ఈ పథకం ప్రస్తుతం 7.9% వార్షిక వడ్డీని అందిస్తుంది. ఇది సురక్షితమైన పెట్టుబడులలో అధిక రాబడిని ఇస్తుంది.

మీరు ప్రతి నెలా రూ.12,500 అంటే రోజుకు దాదాపు రూ.411 పీపీఎఫ్ ఖాతాలో పెట్టుబడి పెడితే.. ఏడాదికి మొత్తం రూ.1.5 లక్షలు జమ అవుతాయి. ఈ పథకం మెచ్యూరిటీ వ్యవధి 15 సంవత్సరాలు. మీరు ఈ 15 సంవత్సరాల పాటు క్రమం తప్పకుండా పెట్టుబడి పెడితే మెచ్యూరిటీ సమయంలో మీకు దాదాపు రూ.43.60 లక్షలు చేతికి వస్తాయి. ఇందులో రూ.21 లక్షల పైగా వడ్డీ రూపంలోనే వస్తుంది.పీపీఎఫ్‌లో డిపాజిట్ చేసే మొత్తం, వచ్చే వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం అన్నీ పూర్తిగా పన్ను రహితం. ఇది ఆదాయపు పన్ను సెక్షన్ 80%జ% కింద వర్తిస్తుంది. కేంద్రం హామీ ఇస్తుంది కాబట్టి, మీ పెట్టుబడికి పూర్తి భద్రత ఉంటుంది. ఈ పథకం బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే ఎక్కువ వడ్డీ రేటును అందిస్తుంది. మీరు ఒకేసారి లేదా నెలవారీ 12 వాయిదాలలో డబ్బును జమ చేయవచ్చు. అత్యవసర పరిస్థితుల్లో ఖాతా తెరిచిన 3, 6 ఏళ్ల మధ్య మీ డిపాజిట్‌పై తక్కువ వడ్డీకి రుణం తీసుకోవచ్చు.

మీరు పోస్ట్ ఆఫీసులో పీపీఎఫ్ ఖాతాను తెరవాలి. డిజిటల్ యుగంలో మీరు ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ లేదా డాక్ పే యాప్ ద్వారా మీ బ్యాంక్ ఖాతా నుండి పీపీఎఫ్ ఖాతాకు ఆన్‌లైన్‌లో కూడా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. చిన్న మొత్తాలతో దీర్ఘకాలికంగా ఎక్కువ డబ్బు రావాలనుకునే వారికి పీపీఎఫ్ ఒక అద్భుతమైన ఆప్షన్. దీని వల్ల మీరు పన్నులు ఆదా చేసుకోవడమే కాకుండా మీ ఆర్థిక భవిష్యత్తును సురక్షితం చేసుకోవచ్చు. మీరు కూడా ఈ పథకం గురించి ఆలోచిస్తున్నట్లయితే, మరింత సమాచారం కోసం మీ సమీప పోస్టాఫీసును సంప్రదించవచ్చు.

# వ్యాపారం

## పండగలకు ముందు కస్టమర్లకు షాకిచ్చిన జొమాటో.. భారీగా పెంచిన ఫీజు!




%శీఎఫ్‌శీ%: పండగ సీజన్ ప్రారంభం కాకముందే ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ కంపెనీ జొమాటో తన కస్టమర్లకు పెద్ద షాక్ ఇచ్చింది. ప్లాట్ ఫామ్ ఫీజును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గత సంవత్సరం పండుగ సీజన్‌కు ముందు జొమాటో ప్లాట్‌ఫామ్ రుసుమును కూడా పెంచింది.. ఈ రోజులలో ఏదైనా ఫుడ్ కావాలంటే నిమిషాల్లోనే డెలివరీ అవుతుంటుంది. అయితే ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీల సంఖ్య కూడా రోజురోజుకు పెరిగిపోతోంది. ఇక పండగ సీజన్ ప్రారంభం కాకముందే ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ కంపెనీ జొమాటో తన కస్టమర్లకు పెద్ద షాక్ ఇచ్చింది. జొమాటో మంగళవారం తన ప్లాట్‌ఫామ్ ఫీజును 20 శాతం పెంచింది. ఎటర్నల్ లిమిటెడ్ ఆధ్వర్యంలోని కంపెనీ ప్లాట్‌ఫామ్ ఫీజును మునుపటి ఆర్డర్‌కు రూ.10 నుండి రూ.12కి పెంచింది.జొమాటో ఆహారాన్ని డెలివరీ చేసే అన్ని నగరాల్లో కస్టమర్లకు ఫీజుల పెంపు జరిగింది. పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా ప్రత్యర్థి సంస్థ స్విగ్గీ గత నెలలో ఎంపిక చేసిన ప్రదేశాలలో ప్లాట్‌ఫామ్ రుసుమును రూ.14కి పెంచిన తర్వాత జొమాటో ఈ పెంపు నిర్ణయం తీసుకుంది.గత సంవత్సరం పండుగ సీజన్‌కు ముందు జొమాటో ప్లాట్‌ఫామ్ రుసుమును కూడా పెంచింది. గత సంవత్సరం కంపెనీ ఆర్డర్ కు రూ.6 నుండి రూ.10 కి రుసుమును పెంచింది. గురుగ్రామ్‌కు చెందిన కంపెనీ తన ప్లాట్‌ఫామ్ రుసుమును ఆర్డర్ క రూ.5 నుండి రూ.6 కి పెంచిన 3 నెలల తర్వాత ఈ పెరుగుద జరిగింది.జూన్ 2025తో ముగిసిన త్రైమాసికంలో జొమాటో మా సంస్థ ఎటర్నల్ లిమిటెడ్ నికర లాభంలో 36% వరుస క్షీణతన నివేదించింది. అంతకుముందు కంపెనీ నికర లాభం మా త్రైమాసికంలో రూ.39 కోట్లుగా ఉండగా, ఈ ఏడాది మా త్రైమాసికంలో రూ.25 కోట్లుగా నమోదైంది.జొమాటో కంటే ముంద మరో ఫుడ్ డెలివరీ దిగ్గజం స్విగ్గీ గత నెలలో ఫుడ్ డెలివరీ ఆర్డర్ కోసం తన ప్లాట్‌ఫామ్ ఫీజును రూ.2 పెంచింది. పండుగ సీజన్ కస్టమర్ల నుండి ఆర్డర్‌లు పెరిగినందుకు కంపెనీ ఈ విషయాన ప్రస్తావించింది. పండుగ డిమాండ్‌ను సద్వినియోగం చేసుకోవడాని కంపెనీ తన ఫీజును రూ.12 నుండి రూ.14కి పెంచింది.

ఫుడ్ డెలివరీ కంపెనీలు నిరంతరం తమ ఫీజులను పెంచుతూ ఉన్నాయి. స్విగ్గీ గురించి చెప్పాలంటే దాని ఫీజు ఏప్రిల్ 2023లో రూ 2, జూలై 2024లో రూ.6కి పెంచారు. ఆ తర్వాత అక్టోబర్ 2024 రూ. 10గా మారింది. ఇప్పుడు దాని ఫీజు రూ. 14గా మారింది. ఈ విధంగా గత 2 సంవత్సరాలలో స్విగ్గీ తన ఫీజులను ఆశ్చర్యకరంగా భారీగా పెంచింది.

## టీమిండియాకు బ్యాడ్‌న్యూస్..

# స్టార్ ప్లేయర్‌కు డెంగ్యూ..




ఆసియా కప్ టోర్నమెంట్ కోసం భారత జట్టు సెప్టెంబర్ 4న యూఏఈకి బయలుదేరుతోంది. అయితే, రిజర్వ్ ప్లేయర్‌గా ఎంపికైన ధ్రువ జురెల్ డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నాడు. దీని కారణంగా, అతను దులీప్ ట్రోఫీకి దూరంగా ఉన్నాడు. జురెల్ స్థానంలో అక్షయ్ వాడ్కర్‌ను సెంట్రల్ జోన్ జట్టులో చేర్చారు. సెప్టెంబర్ 4న యూఏఈలో జరిగే 2025 టీ20 ఆసియా కప్ (%ూంఖ జబజూ% 2025) కోసం టీమిండియా బయలుదేరుతుంది. ఈ టోర్నమెంట్ కోసం మొత్తం 20 మంది ఆటగాళ్లను ఎంపిక చేశారు. వీరిలో 15 మంది ఆటగాళ్లు ఆసియా కప్ జట్టులో ఉండగా, మిగిలిన ఐదుగురు ఆటగాళ్లను రిజర్వ్ ప్లేయర్లుగా ఎంపిక చేశారు. ఈ రిజర్వ్ ప్లేయర్లలో ఒకరైన వికెట్ కీపర్ కం బ్యాటర్ ధ్రువ్ జురెల్ డెంగ్యూ బారిన పడ్డాడు. దీని కారణంగా, జురెల్ ప్రస్తుతం జరుగుతున్న దేశీయ టోర్నమెంట్ దులీప్ ట్రోఫీకి దూరంగా ఉన్నాడు.

దులీప్ ట్రోఫీ సెమీ-ఫైనల్ రౌండ్ సెప్టెంబర్ 4 నుంచి ప్రారంభమవుతుంది. ఈ రౌండ్‌లో సెంట్రల్ జోన్ జట్టుకు ధ్రువ్ జురెల్ నాయకత్వం వహించాల్సి ఉంది. అయితే, డెంగ్యూతో బాధపడుతున్న జురెల్ సెమీ-ఫైనల్ మ్యాచ్‌కు అందుబాటులో లేడు. దులీప్ ట్రోఫీ సెమీ-ఫైనల్ వంటి ముఖ్యమైన మ్యాచ్‌కు ధ్రువ్ జురెల్ లేకపోవడం సెంట్రల్ జోన్ జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ.నిజానికి, ధ్రువ్ జురెల్ దులీప్ ట్రోఫీ క్వార్టర్-ఫైనల్ మ్యాచ్‌లో కూడా ఆడలేదు. ఆ సమయంలో, జురెల్ గజ్జ గాయంతో బాధపడుతున్నాడు. దీని కారణంగా అతను మ్యాచ్‌కు దూరమయ్యాడు. ఇప్పుడు, డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న ధ్రువ్ జురెల్ స్థానంలో విదర్భ కెప్టెన్ అక్షయ్ వాడ్కర్‌ను సెంట్రల్ జోన్ జట్టులో చేర్చారు.పైన చెప్పినట్లుగా, ధ్రువ్ జురెల్ ఆసియా కప్ జట్టులో రిజర్వ్ ఆటగాడిగా ఎంపికయ్యాడు. అయితే, జురెల్ అనారోగ్యం జట్టు ప్రచారంపై ఎటువంటి ప్రభావం చూపదు. రిజర్వ్ ఆటగాళ్లలో ఎవరూ ప్రధాన జట్టుతో యూఏఈకి ప్రయాణించరు. కాబట్టి, ఆసియా కప్ కోసం ఎంపిక చేసిన 15 మంది సభ్యుల జట్టులో ఎవరైనా గాయపడితేనే ఈ ఆటగాళ్లకు జట్టులో స్థానం లభిస్తుంది.సెంట్రల్ జోన్ స్క్వాడ్: రజత్ పాటిదార్ (కెప్టెన్), ర్యాన్ జుల్, డానిష్ మలేవార్, సంజీత్ దేశాయ్, యశ్ ఠాకూర్, ఆదిత్య ఠాక్రే, దీపక్ చాహర్, అక్షయ్ వాడ్కర్, ఎ సరాంశ్ జైన్, ఆయుష్ పాండే, శుభమ్ శర్మ, యశ్ రాథోడ్, హర్ష్ దూబే, మానవ్ సుమెద్, కేహల్ అహ్తర్.

# క్రీడలు

## ప్రత్యర్థులకు గుడ్‌న్యూస్ చెప్పిన పాకిస్తాన్ టీం.. ఆసియా కప్‌నకు ముందే 'జీరో'గా మారిపోయిందిగా..




ఆసియా కప్‌నకు ముందు పాకిస్తాన్ జట్టు యూఏఈ, ఆఫ్ఘనిస్తాన్‌లతో ట్రై-సిరీస్ ఆడుతోంది. ఆసియా కప్‌నకు ముందు, పాకిస్తాన్‌లో ఒక బలహీనత బయటపడింది. ఇది భారతదేశానికే కాదు, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్‌లకు కూడా శుభవార్త అందింది. అసలు విషయం ఏమిటో ఇప్పుడు తెలుసా?ఆసియా కప్‌నకు ముందు పాకిస్తాన్ జట్టు యూఏఈ, ఆఫ్ఘనిస్తాన్‌లతో ట్రై-సిరీస్ ఆడుతోంది. ఈ సిరీస్‌లో పాకిస్తాన్ జట్టు ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓడిపోవడంతో చాలా అవమానాన్ని ఎదుర్కొంటోంది. సెప్టెంబర్ 2 న జరిగిన మ్యాచ్‌లో, ఆఫ్ఘనిస్తాన్ జట్టు పాకిస్తాన్‌ను 18 పరుగుల తేడాతో ఓడించింది. ఆఫ్ఘన్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి 169 పరుగులు మాత్రమే చేసింది. దీనికి సమాధానంగా పాకిస్తాన్ జట్టు 151 పరుగులు మాత్రమే చేయగలిగింది. పాకిస్తాన్ చేతిలో ఓటమి తర్వాత, ఆ జట్టు బ్యాటర్స్ బహిర్గతమయ్యారు. అతి పెద్ద విషయం ఏమిటంటే, చాలా ప్రశ్నలు తలెత్తుతున్న సున్నా సంఖ్య. విషయం ఏమిటో మీకు చెప్పుకుందాం?షార్జా మైదానంల పాకిస్తాన్ జట్టు దారుణంగా విఫలమైంది. సల్మాన్ అఘ సైన్యం ఆఫ్ఘన్ స్పిన్నర్ల ముందు చాలా ఇబ్బందికరంగ కనిపించింది. పాకిస్తాన్ జట్టు 8వ ఓవర్ నుంచి 17 ఓవర్ వరకు చాలా పేలవంగా ఆడింది. దీనిని ఎవరు ఊహించలేదు. లక్ష్యాన్ని ఛేదించే సమయంలో పాకిస్తా వాస్తవానికి 7.3 ఓవర్లలో 9 ఫోర్లు, సిక్సర్లు కొట్టింది. కానీ ఆ తర్వాత 17వ ఓవర్ వరకు వారి బ్యాట్ నుంచి ఒక్క ఫో కూడా రాలేదు. అంటే 74 బంతుల పాటు పాకిస్తాన్ బ్యా నుంచి ఒక్క బౌండరీ కూడా రాలేదు. ఈ సున్నా పాకిస్తా బ్యాటింగ్ బలాన్ని బహిర్గతం చేస్తుంది. ఆసియా క ముందు ఇది నిజంగా తీవ్రమైన ప్రశ్నపాకిస్తాన్ జట్ట ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 74 బంతుల్లో ఒక్క బౌండ కూడా కొట్టలేకపోతే, భారత బౌలర్లపై వారి బ్యాటర్ల పరిస్థితి ఏమిటి? స్పిన్నర్లపై పాకిస్తాన్ బ్యాటర్స్ తీవ్రంగ ఇబ్బంది పడుతున్నారని స్పష్టంగా తెలుస్తుంది.

SALAM HYDERABAD VOICE OF TELANGANAA
సలాం హైదరాబాద్
తెలుగు డిజిటల్ దినపత్రిక
గురువారం 04 సెప్టెంబర్ 2025

# నిర్లక్ష్యం చేస్తే.. వెన్నుపోటే



**వెన్నునొప్పి.. ఆధునిక జీవనశైలితో అవినాభావ సంబంధం కలిగి ఉన్నది. ఈ నొప్పి.. ఒకచోట తీరికగా కూర్చోనివ్వదు. నిమ్మళంగా నిలబడనివ్వదు కూడా. ప్రశాంతంగా పడుకోనివ్వదు. వెన్నులో వణుకు పుట్టిస్తుంది. దానిని ఢీకొట్టే ప్రయత్నం చేయకుండా భయపడితే మాత్రం వెన్నుకు పోటు తప్పదు. సున్నితమైన.. బాధాకరమైన వెన్నునొప్పి ఎందుకొస్తుంది? లక్షణాలేంటి? చికిత్స ఏంటి? తెలుసుకుందాం. వెన్నునొప్పి అనగానే ఏం చేస్తాం? సమయం లేకనో.. సమస్య చిన్నదేగా అనే ఉద్దేశంతోనో వెన్నునొప్పి సమస్యను సీరియస్‌గా తీసుకోం. ఉపశమనం కోసం పెయిన్ కిల్లర్ టాబ్లెట్స్, పెయిన్ రిలీవింగ్ ఆయింట్‌మెంట్స్ వాడుతుంటాం. కానీ కొందరిని ఇది దీర్ఘకాలికంగా వేధిస్తుంటుంది. అలర్ట్‌గా ఉంటే దీనికి శాశ్వత పరిష్కారం చూపించవచ్చు.**

### ఎందుకు వస్తుంది?

ఉరుకులు పరుగులతో సాగే ఆధునిక జీవితంలో చాలామందికి వెన్నునొప్పి సమస్య ఎదురవుతున్నది. వీపు దిగువ భాగంలో కండరాలు విపరీతంగా అలసిపోవడంతో వెన్ను నొప్పి మొదలవుతుంది. వీపు కింది భాగంలో ఉండే అనేక కండరాలు.. లిగమెంట్స్ వెన్నుపూసలకు అతుక్కొని ఉంటాయి. ఇవి మొత్తం వెన్నుని వీపు మధ్యలో నిలబెడుతాయి. కూర్చున్నప్పుడు.. నిలబడ్డప్పుడు.. పనిలో ఉన్నప్పుడు ఆ కండరాలు విపరీతంగా సాగుతాయి.

### అస్థిరతే కారణమా?

కొంతమందిలో స్థిరపడిన అలవాట్ల కారణంగా చిన్న వయసు నుంచే ఈ కండరాల పైన నిరంతరం ఒత్తిడి కలుగుతుంది. శ్రమతో కూడిన పనిచేయడం వల్ల సాగిన కండరాలు బాగా అలసిపోతాయి. బలహీనపడతాయి కూడా. దీనివల్ల వెన్ను సరైన ప్రదేశంలో నిలిపి ఉండలేదు. ఇక వెన్ను కొంత అస్థిరపడి నొప్పి మొదలవుతుంది. వెన్ను అస్థిరత వల్ల నాడులపై తీవ్రమైన ఒత్తిడి ఏర్పడి వీపు నుంచి వివిధ శరీర భాగాలకు నొప్పి వ్యాపిస్తుంది. వయసు పెరుగుతున్నాకొద్దీ వెన్నుపూసల మధ్య ఉండే డిస్క్‌లోని కార్టిలేజ్ పలుచబడుతుంది. ఫలితంగా బలహీనంగా.. పెళుసుగా మారి వెన్ను నుంచి బయటకు వచ్చే నాడులకు ఒత్తిడి ఎక్కువై వెన్ను నొప్పి వస్తుంది.

### ఎలా వ్యాపిస్తుంది?

వీపు కింది భాగం నుంచి ప్రారంభమైన నొప్పి తొడమీదుగా శరీరమంతటా వ్యాపిస్తుంది. దీనిని సయాటిక అంటారు. శరీరంలో పొడవైన నాడీ అయిన ఈ సయాటిక ఏ కొద్దిమాత్రం దెబ్బతిన్నా ఆ నొప్పి అన్ని శరీర భాగాల్లోనూ ఉంటుంది. కొందరిలో ఇది తీవ్రమైందిగా మారి రోజువారీ కార్యక్రమాలకు ఆటంకం కలిగిస్తుంది. ప్రధానంగా వెన్నులోని లోయర్ లంబార్.. లంబోసాక్రల్ నాడులు.. వీపు దిగువన వెన్ను నాళం ఇరుకుగా మారుతాయి. వెన్నుపూసల మధ్య పలుచని పరుపులా ఉండే డిస్క్‌లో పగుళ్లు వస్తాయి. వెన్నుపూస తన ముందున్న దానిపైకి దూరి వీపు-పిరుదుల ప్రాంతంలోని కండరాలు ఒక్కసారి విపరీతంగా చలిస్తాయి.

ఎలా నిర్ధారిస్తారు?

వెన్నునొప్పితో బాధపడుతున్న వ్యక్తులు చెప్పిన లక్షణాలు, ఫిజికల్ ఎగ్జామినేషన్ తోపాటుగా మరికొన్ని పరీక్షలు జరిపించటం ద్వారా వెన్ను నొప్పిని నిర్ధారిస్తాం. వ్యాధిగ్రస్థులతో మాట్లాడటం ద్వారా నొప్పి ఎప్పుడు.. ఏవిధంగా ప్రారంభమయ్యింది? దేనివల్ల ప్రేరేపితం అయ్యింది? అని గుర్తించవచ్చు. ఇందుకోసం సాధారణ పెథొలాజికల్ పరీక్షలు చేస్తారు. అంటే రక్తం, మూత్రం పరీక్షలతోపాటు ఎక్స్‌రే, ఎంఆర్ఐ, సీటీ స్కానింగ్ చేస్తారు.

### చికిత్స ఏంటి?

నొప్పి తీవ్రత, వ్యాధిగ్రస్థుల ఆరోగ్య చరిత్ర ఆధారంగా చికిత్స నిర్ణయిస్తారు. చాలామందిలో అయిదారు వారాలు మందులు వాడటం.. వ్యాయామం ఇతర సూచనలను పాటించటం వల్ల వెన్నునొప్పి తగ్గుతుంది. అయితే కొంత మందిలో మాత్రం ఉపశమనం లభించదు. అటువంటి వారికి శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఆరు నుంచి పన్నెండు వారాల తరువాత కూడా నొప్పి తీవ్రత చాలా ఎక్కువగా ఉంటే శస్త్రచికిత్స అవసరమవుతుంది. లామినెక్టమీ, మైక్రోడిసెక్టమీ శస్త్ర చికిత్సలు నొప్పినుంచి ఉపశమనం కలిగిస్తాయి.

### ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

- ఒకసారి వెన్ను నొప్పి వచ్చి చికిత్స తీసుకుని కోలుకున్న తరువాత కూర్చోవటం, పడుకోవటం, వంగి వస్తువులు అందుకోవటం, బరువులు ఎత్తటానికి సంబంధించి ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలి.
- వెన్నునొప్పి రాక ముందటిలా ప్రవర్తించటం వల్ల మళ్లీ నొప్పి రావటానికే కాకుండా వెన్నుకండరాలకు, వెన్నుకు తీవ్రమైన నష్టం కలిగించే ప్రమాదం ఉంటుంది.
- వీపు ప్రాంతానికి విశ్రాంతిని ఇవ్వటం ద్వారా వెన్నునొప్పి నుంచి కొంత ఉపశమనం కలిగించవచ్చని ఇదివరలో పడుకొని ఉండాల్సిందిగా డాక్టర్లు సూచించే వారు.
- కానీ ఇప్పుడు ఒకటి రెండు రోజులకు మించి అలా పడుకుని విశ్రాంతి తీసుకోవటాన్ని ఎవరూ సిఫార్సు చేయడం లేదు కాబట్టి దీని గురించి ఆలోచించాలి.




### లక్షణాలు

- మెడ కింది భాగం నుంచి వెన్నుచివరన ఉండే టెయిల్ బోన్ దాకా వెన్ను వెంట బిగసుకుపోవడం వల్ల భరించలేని నొప్పి వస్తుంది.
- మెడలో.. వీపు పైభాగంలో.. వీపు కింది భాగంలో చాలా నొప్పిగా ఉంటుంది. ఏదైనా బరువు ఎత్తినపుడు శ్రమతో కూడిన పనులు చేసినపుడు నొప్పి మరింత ఎక్కువవుతుంది.
- ఎక్కువ సేపు కూర్చున్నా.. నిలబడ్డా వీపు మధ్య
- కింది భాగాల్లో నొప్పి కలుగుతుంది.
- నొప్పి వీపు కింది భాగం నుంచి పిరుదులు, తొడలు, పిక్కలు, వేళ్ల వరకూ వ్యాపించి ఉంటుంది.
- నిలబడినపుడు వీపు కింది భాగంలో విపరీతమైన నొప్పి కలిగి కండరాలు గట్టిగా కదులుతాయి.
- రాత్రిళ్లు వచ్చే వెన్ను నొప్పిలో పైకి కనిపించే లక్షణాలు రోజంతా ఉండే వెన్నునొప్పిలాగానే కనిపించినా కారణం మాత్రం భిన్నమైంది. వెన్నులో కురుపు ఏర్పడటానికి ఇది సూచిక కావచ్చు.
- ఈ గడ్డ చిన్నదిగా ఉండి వెన్ను నుంచి ప్రారంభమయ్యే నాడులను ప్రేరేపిస్తుంది.
- వెన్ను పూసలలో దేనికైనా ఇన్ఫెక్షన్ సోకటం వల్ల కూడా రాత్రుళ్లలో తీవ్ర నొప్పి ఏర్పడుతుంది.

### ఈ నొప్పితో వేరే సమస్యలు

-చేతులు, కాళ్లు, గజ్జల్లో తిమ్మిర్లు ఏర్పడుతాయి. పొడిచినట్లు అనిపిస్తుంది.
-నడుము దగ్గరనుంచి ముందుకు వంగినప్పుడు, దగ్గినపుడు నొప్పి ఎక్కువ అవుతుంటుంది. దీనిని హెర్నియేటెడే డిస్క్ అంటారు.
-జ్వరం, మూత్ర విసర్జన సమయంలో మంట ఉండి తరచూ మూత్రానికి వెళ్ల వలసి వస్తుంది. ఇన్ఫెక్షన్ వల్ల ఇలా జరుగుతుంది.
-వెన్ను నొప్పి కాలు వెనుకభాగం మీదుగా కిందికి వ్యాపిస్తుంది. దీనిని సయాటికాగా గుర్తించాలి.



# సైనసైటిస్‌కు స్వస్తి

**వాన చినుకులకు కొందరు మురిసిపోతారు. కానీ మరికొందరు భయపడతారు. వర్షంలో తడిస్తే ఆరోగ్య సమస్యలు ఎక్కడ వస్తాయోనని వారి బాధ. చలికి.. చల్లగాలికి.. వర్షానికి అలా వేధించే సమస్యే సైనసైటిస్. చూడడానికి చిన్న సమస్యగానే కనిపించినా ఇది ప్రమాదకరమైంది. దీనినెలా గుర్తించాలి? చికిత్స ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకొని సైనస్‌కు స్వస్తి పలుకుదాం.ఆధునిక జీవనశైలి సైనసైటిస్ సమస్యను తీవ్రతరం చేస్తున్నది. ప్రతి పదిమందిలో ఐదుగురు సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపించడం కూడా దీనికి కారణం అవుతున్నది. వాతావరణంలో మార్పులు వస్తే కొందరు ఎక్కడ తమకు సైనసైటిస్ సమస్య వస్తుందేమోనని భయపడుతున్నారని చెప్తున్నారు సౌత్ కొరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఉల్సాన్ నిపుణులు. జీవనశైలి మార్చుకుంటే ఈ సమస్యను ప్రారంభంలోనే అధిగమించవచ్చు అని చెప్తున్నారు.**



సైనసైటిస్ అంటే?: కపాలంలో గాలితో నిండిన కుహరాన్ని సైనస్ అంటారు. మ్యూకస్ మెంబ్రేన్ అనే మెత్తటి పొరతో సైనస్ కప్పబడి పలుచటి ద్రవపదార్థాన్ని తయారుచేస్తుంది. ఇది మనం ఊపిరి పీల్చినప్పుడు శరీరంలోకి ప్రవేశించిన గాలికి సరైన ఉష్ణోగ్రత, తేమ కల్పిస్తుంది. కపాలంలోని ఎముకల్లో గాలి ఉండడం వల్ల వాటి బరువు తగ్గించడంలో క్రియాశీలకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. మనం మాట్లాడినప్పుడు శబ్దం రావడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు ఎలాంటి పొర అడ్డులేకుండా సైనస్ నేరుగా ముక్కు రంధ్రంలోకి తెరుచుకుంటుంది. ఆ సమయంలో స్రవించిన స్రావాలు వాటి మార్గంలో అడ్డుపడటం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. దీనినే సైనసైటిస్ అంటారు.

లక్షణాలు : తలనొప్పి, ముక్కు దిబ్బడ, నీరు కారడం, దగ్గు, జలుబు సైనసైటిస్ లక్షణాలు. వాతావరణం మారినప్పుడల్లా వైరస్, బాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వల్ల సైనసైటిస్ వస్తుంటుంది.

ఎన్ని రకాలు? : సింపుల్‌గా చెప్పాలంటే కళ్లు, ముక్కు, పక్కభాగం ఎముకల్లో ఉండే సన్నని గాలితో నిండిన సైనస్ భాగం ఇన్ఫెక్షన్లతో వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. దీనిలో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మియిటల్, యాగ్జిలరీ, స్ఫినాయిడల్ వంటి రకాలు ఉన్నాయి. కానీ ముఖ్యంగా వీటిని మూడు రకాలుగా చెప్తారు. ఒక్కో దశలో ఒక్కో రకమైన తీవ్రతతో ఉంటుంది.

1. అక్యూట్ సైనసైటిస్
2. సబ్ అక్యూట్ సైనసైటిస్
3. క్రానిక్ సైనసైటిస్

అక్యూట్ సైనసైటిస్ వారం రోజులుంటుంది. సబ్ అక్యూట్ 4-8 వారాలుంటుంది. క్రానిక్‌ను దీర్ఘకాలిక సైనసైటిస్ అంటారు. ఇది 8-10 వారాలు బాధిస్తుంది. ఇండియాలో కన్నా అమెరికాలో సైనసైటిస్ సమస్యలు ఎక్కువ అని సర్వేలు చెప్తున్నాయి. 2.4 లక్షల మంది అమెరికన్లు సైనసైటిస్‌తో బాధపడుతున్నారట. వ్యాధిని తేలికగా తీసుకోవడమే వ్యాధి తీవ్రతకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ చేసినా కూడా సరైన జీవనశైలి లేకపోతే ఈ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం ఉంది.

ఎలాంటి సమస్యలు?: సైనసైటిస్ వల్ల సైనస్ భాగంలో తీవ్రమైన ఒత్తిడి, నొప్పి కలుగుతాయి. చీముతో కూడిన స్రావాలు ముక్కు నుంచి బయటకు వస్తాయి. ముక్కు దిబ్బడగా ఉంటుంది. ముక్కులో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొన్నిసార్లు సూక్ష్మజీవులు ఎక్కువగా ఉన్న నీళ్లలో ఈత కొట్టడం వల్ల అవి సైనస్‌లోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరిన్ ఎక్కువగా ఉంటే కూడా ఆ గాలి ముక్కు రంధ్రాల ద్వారా సైనస్‌లోకి చేరి మ్యూకస్ మెంబ్రేన్ వాచిపోతుంది. దంతాలలో వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా సైనస్ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలికంగా సైనసైటిస్ వ్యాధితో బాధపడే వారు కనురెప్పల వాపు, కనుగుడ్లు పక్కకు జరిగి ఉండటం, కన్ను నరం దెబ్బతిన్నపుడు చూపు కోల్పోవడం, వాసన తెలియక పోవడం, తరచూ జ్వరం రావడం, ఎదుగుదల లోపాలు వంటి సమస్యలు వస్తాయి.

ఇతర సమస్యలూ కారణమే: వేరే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి వల్ల కూడా సైనసైటిస్ సోకుతుంది. పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం, చికెన్ పాక్స్, కోరింత దగ్గు, డయాబెటీస్ సమస్యలు ఉన్నట్లయితే సైనసైటిస్ వస్తుంది. చాలా కేసుల్లో సైనసైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. తర్వాత బాక్టీరియా చేరి సైనస్ సమస్యగా మారుతుంది. ఈ హానికర సూక్ష్మజీవుల్లో స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హీమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా, స్టెఫైలోకోకస్ ఆర్‌ఈయస్ వంటి వాటివల్ల కూడా సైనసైటిస్ సమస్య వస్తుంది. మ్యూకోసల్ మెంబ్రేన్, సైనస్ ఎముకల మీద కూడా ప్రభావం వల్ల.. దంతాలకు ఉన్న అంటు సైనస్‌లకు వ్యాపించడం వల్ల సైనసైటిస్ సమస్య వస్తుంది.

వ్యాధి నిర్ధారణ: ముఖం భారంగా ఉండటం, తలనొప్పి, గొంతులోకి ద్రవం కారటం, చెవిలో చీము పట్టడం, కోపం, మానసిక స్థైర్యం కోల్పోవటం, అలసట, విసుగు, పనిపై శ్రద్ధ లేకపోవటం వంటి లక్షణాలు వరుస క్రమంలో ఉంటే సైనసైటిస్‌గా గుర్తించాలి. దీనిని సీటీ స్కానింగ్, ఎక్స్‌రే ద్వారా నిర్ధారిస్తారు.

కారణమేంటి?

సైనస్‌లో సరైన వెంటిలేషన్ లేకపోవడం ముఖ్య కారణం. సాధారణంగా సైనస్‌లో మ్యూకస్ ద్రవాలు సీలియరీ మూమెంట్ వల్ల ఆస్టియాను చేరి అక్కడ నుంచి ముక్కు రంధ్రాల్లోకి చేరుతాయి. ఇది జరుగకుండా సైనస్‌లో తయారయ్యే పదార్థాలు నిల్వ ఉండి విధులకు ఆటంకం కలిగిస్తాయి. ముఖ్యంగా నాసికా కవచం, స్ఫుటం నిర్మాణంలో తేడాలు ఏర్పడతాయి. కొందరికి ముక్కులోని ద్రవాల చిక్కదనం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఒకసారి సైనసైటిస్ వచ్చి మ్యూకోసా దెబ్బతింటే పదే పదే వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాతావరణం తేమగా, చల్లగా ఉన్నప్పుడు వాటి ప్రభావం వల్ల సైనసైటిస్ వస్తుంది.

చికిత్స:

అమాక్సిసిల్లిన్ లేదా ఆంపిసిల్లీన్ మందులు ఇవ్వవచ్చు. ఓరల్ డ్రికోస్రాల్, డిమెటాప్ మందులతో కూడా తగ్గుతుంది. స్టీమ్‌ను పీల్చుకొనుట ద్వారా హీట్‌ను కలిగించుట ద్వారా ముక్కు నుంచి స్రావాలు బయటకు రప్పించి ఉపశమనం కలిగించవచ్చు. నాసల్ స్ప్రేలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. మందులకు తగ్గకపోతే మాత్రం శస్త్రచికిత్స ద్వారా సైనస్‌కు కారణమైన దుర్మాంసాన్ని తొలగించవచ్చు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

-ఎలర్జీ కలిగించే వస్తువులను దూరంగా ఉంచాలి.
-తగిన పోషకాహారం తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలి.
-శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతూ ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలి.
-శ్వాసకోశ వెలుపలి భాగాల్లో అంటు 7- 10 రోజుల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలి.
-ముక్కు నుండి వచ్చే స్రావాల రంగు మారినా లేదా చెడు వాసన వస్తున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.
-టాన్సిలైటిస్‌తో బాదపడుతున్నవారు వెంటనే ఈఎన్‌టీ నిపుణులను సంప్రదించాలి.

